తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
01 సెప్టెంబర్ 2026
పేజీలు : 8
Follow :

## విద్యార్థుల భవిష్యత్తును,తీర్చిదిద్దేది అధ్యాపకులే

○ ఉద్యోగులకు పదవి విరమణ ఉన్నతమైనది

○ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్,ఆగస్టు 31(జనంసాక్షి) :** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దేది అధ్యాపకులేనని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాల్వ రామచంద్ర రెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే విజయ రమణారావుముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,అధ్యాపకులు నిత్యం విద్యార్థుల వలె వ్యవహరిస్తూ విద్యార్థుల చక్కటి జీవితానికి బంగారు బాటలు వేస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతూ వారు అనుకున్న స్థాయికి చేరుకునేలా విద్యాబోధన చేస్తూ వారిని చక్కటి స్థాయికి చేరుకునేలా విద్య బోధన చేస్తూ సహకరిస్తారన్నారు.నిబద్ధత కలిగిన ప్రిన్సిపాల్ రామచంద్ర రెడ్డి పదవి విరమణ పొందడం బాధాకరమే అయిన ఉద్యోగులకు విరమణ తప్పదని అన్నారు.త్వరలో సుల్తానాబాద్ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని ప్రిన్సిపాల్ కాల్వ రాంచంద్రారెడ్డి కి అవకాశం ఉంటే తప్పకుండా ముఖ్యమంత్రితో చర్చించి అవకాశం కల్పించే విధంగా కృషి చేస్తానన్నారు. విద్యతోపాటు క్రీడ రంగాలలో ప్రాముఖ్యతను ఇస్తూ వారికి జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించేలా గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. సుల్తానాబాద్ లో విద్యాబోధన చేసిన అనేకమంది నేడు వివిధ హోదాలలో ఉన్నారని క్రీడాకారులు గా ఉద్యోగులు గా రాజకీయ రంగాలలో స్థిరపడ్డారని అలాంటి చక్కటి ప్రాముఖ్యత ఉన్న కళాశాల సుల్తానాబాద్ కళాశాల అని వివరించారు. ఈ కళాశాలలో తాను విద్య బోధన చేశానని విద్యార్థులకు ఎప్పుడు అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన ప్రిన్సిపాల్ కాల్వ రామచంద్ర రెడ్డి రమాదేవి ల ను కార్యక్రమానికి హాజరైన అతిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిఐఓ కల్పన, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, కరీంనగర్ టిఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత లతోపాటు రామచంద్ర రెడ్డి కుటుంబ సభ్యులు వివిధ జిల్లాల నుండి వచ్చిన



కళాశాల ప్రిన్సిపాల్,స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు అధ్యాపక బృందం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులతో పాటు పలువురు పాల్గొన్నారు.




## సాయన్న!! ఆదేశం !!

○ అనుచరుల పనులు వేగవంతం!!!

○ ఆరవ వార్డులో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు



**సుల్తానాబాద్,ఆగస్టు 31 (జనంసాక్షి) :** ఆరవ వార్డులో రోడ్డు కిరువైపులా చెత్తా,చెదారం, పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో,వార్డు ప్రజలు,సోమవారం కౌన్సిలర్ భాకం సాయికిరణ్ దృష్టికి తీసుకు రాగా,వెంటనే స్పందించి తన అనుచరులను సమస్య పరిష్కారం కోసం ఆదేశించగా, మున్సిపల్ సిబ్బందిచే పారిశుద్య పనులను వేగవంతం చేశారు. ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు తలె త్తకుండా తగు చర్యలు తీసుకున్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు, దోమల బారి నుండి కాపాడుటకు పలు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ భాకం సాయికిరణ్ మాట్లాడుతూ, ఆరవ వార్డులో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కారం చేసి చూపిస్తానని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలందరూ సీజనల్ వ్యాధుల, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నీటి నిలువలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వార్డు ప్రజలకు సూచించారు.వీధి దీపాలతో పాటు పలు మంచినీటి సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలలో చెత్త చెదారం లేకుండా నీరు నిలవకుండా మున్సిపల్ సిబ్బంది చే పనులను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. వార్డు సమస్యల పరిష్కారంలో ముందుంటానని సాయికిరణ్ స్పష్టం చేశారు.పారిశుద్ధ్య పనులను ఆరేపల్లి హేమన్ రాజు ఆరేపల్లి కిరణ్ కొంద్ర ప్రణయ్ మామిడిపల్లి శ్రీకాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో సాధించాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

○ ప్రతి అభ్యర్థి ఉద్యోగం సాధించేలా కృషి చేయాలి

○ శిక్షణ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి

○ యువశక్తి పోలీస్ కానిస్టేబుల్ ట్రైనింగ్ తరగతులను పరిశీలించిన కలెక్టర్

**పెద్దపల్లి,ఆగస్టు 31(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యూనిఫాం సర్వీసెస్ ఉద్యోగాల భర్తీలో పెద్దపల్లి జిల్లాకు చెందిన అభ్యర్థులు ప్రిలిమినరీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.సోమవారం కరీంనగర్‌లోని రేకుర్తి సమీపంలోని కిమ్స్ పి.జి. కళాశాలలో పెద్దపల్లి జిల్లా అభ్యర్థుల కోసం నిర్వహిస్తున్న యువశక్తి పోలీస్ కానిస్టేబుల్ ట్రైనింగ్ తరగతులను

వార్తా లోపలి పేజీలో

## కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

### కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమిషనర్



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 31 (జనంసాక్షి) :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన కమిషనర్, స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాధీనంలో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించిన విధులు, నిర్వహిస్తున్న బాధ్యతల పై ఆరా తీశారు. రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని, నమోదైన కేసుల వివరాలను ఎప్పటికప్పుడు సీసీటీఎన్ఎస్ లో పొందుపరచాలని ఆదేశించారు. తెలంగాణ పోలీస్ శాఖ టెక్నాలజీ వినియోగంలో భాగంగా అందుబాటులోకి తెచ్చిన సీసీటీఎన్ఎస్ 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ-సమన్లు, టీఎస్-కాప్, హెచ్‌ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య , టెక్‌డాటమ్, ఐరాడ్, దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ ఆర్థిక/ఆర్థికేతర నేరాల సాఫ్ట్‌వేర్, సీడీఆర్ తదితర అన్ని అప్లికేషన్లపై సిబ్బంది పూర్తి స్థాయిలో పట్టు సాధించి, రోజువారీ విధుల్లో వాటిని విస్తృతంగా వినియోగించాలని సూచించారు. అనంతరం ఎఫ్ఐఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. కేసుల పెండింగ్‌కు గల కారణాలను అడిగి తెలుసుకుని, దర్యాప్తులను వేగవంతం చేసి కేసులను త్వరితగతిన పరిష్కరించాలని

## రోడ్డు మరమ్మతులను పట్టించుకోని అధికారులు



**జనం సాక్షి వేల్పూరు ఆగస్టు 31.** వేల్పూర్ మండలంలోని మోతే వేల్పూర్ మధ్య రహదారిలో ఇటీవల కురిసిన వర్షాలకు భారీ గుంతలు ఏర్పడడంతో ఈరోజు ఉదయం బైకు స్కిడ్ అయ్యి తండ్రి కూతుర్లకు గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న కొందరు మోతే గ్రామ యువకులు సిమెంటు కంకరతో ఆ భారీ గుంతలను వారి సొంత ఖర్చులతో పుడ్చారు .అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన ఫలితం లే

## చౌడేశ్వరి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు



**జనం సాక్షి వేల్పూరు న్యూస్. 31. ఆగస్టు.** వేల్పూర్ మండల కేంద్రంలోని చౌడేశ్వరి మాత ఆలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా గత ఐదు రోజుల నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఉదయం పంచామృత అభిషేకం ప్రత్యేక అలంకరణ హారతి నైవేద్యాలు సమర్పించడం జరుగుతుందని రాత్రి భజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని అధ్యక్షుడు సుభాష్ తెలిపారు

## చైత్యభూమి రాజగృహలను సందర్శించిన ప్రఖ్యాత ఆంధ్ర మేధావి



**ముస్తాబాద్ ఆగస్టు 31 (జనం సాక్షి)**తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యావంతుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, మాజీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, గొప్ప కవి, రచయిత ఆచార్య కొలకలూరి ఇనాక్ ముంబైలోని బాబాసాహెబ్ అంబేద్కర్ సమాధి ఐన చైత్యభూమి ఆయన పుస్తక గృహమైన రాజగృహ లను తన కుమారుడి తోసహా సందర్శించారు. శనివారం ముంబైలోని ఆంధ్ర మహాసభ వారు ఏర్పాటు చేసిన "తెలుగు భాష సాహిత్యం అనే కార్యక్రమానికి అతిథిగా విచ్చేసారు. తదనంతరం ఆదివారం నగరంలోని పలు అంబేద్కరైట్ సంఘాలు ఆయనతో భేటీయై, ఐతిహాసిక రాజగృహ చైత్యభూమిల సందర్శనానికి తీసుకెళ్లారు. వీరిలో ప్రముఖులు నాగెళ్ల దేవానంద్, బత్తుల లింగం, మేడి తిరుపతి గంగపుత్ర, మందారపు రమేష్ రజక, ఏనుగంటి నరేందర్, భీంరత్న మాలజీ, కె.రంగారాజు, గుర్రం నరేష్, మూలనివాసి మాలజీ లు రాజగృహం వద్ద అతిథులకు స్వాగతం పలికి, చైత్యభూమి వద్ద జైభీం కలం ఇచ్చి, నీలి కండువాలతో ఘనంగా సత్కరించారు. ప్రత్యేకించి మహారాష్ట్రలో బాబాసాహెబ్ పోరాటం, వారి కుటుంబ నేపథ్య విషయాలను మాట్లాడుకున్నారు. చివర్లో మేధావి ఇనాక్ గురించి కవి రచయిత నాగేళ్ల దేవానంద్ ముంబైకర్లకు పరిచయ కార్యక్రమం నిర్వహించారు

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు

**కరీంనగర్ కల్చరల్, ఆగస్టు 31, ( జనం సాక్షి)** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని 19వ డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి-కృష్ణగౌడ్ తెలిపారు.కరీంనగర్ నగరంలోని 19వ డివిజన్ మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులు పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. రేషన్ కార్డు ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఆహార ధాన్యాలు సక్రమంగా అందడంతో పాటు వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు.ప్రభుత్వం అర్హత కలిగిన పేద కుటుంబాలను గుర్తించి వారికి స్మార్ట్ రేషన్ కార్డులు అందించడం ద్వారా ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తోందన్నారు. కార్డుల



పంపిణీ ప్రక్రియలో అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు వాటిని జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పేద ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీపీఓ ఆంజనేయ ప్రసాద్‌తో పాటు 19వ డివిజన్ నాయకులు, మహిళలు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల కోసం పోరాటం

**సిరికొండ, ఆగస్టు 31(జనం సాక్షి ):** ఇందూర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు దినేష్ కులాచారి జన్మదినాన్ని పురస్కరించుకుని సిరికొండ మండల బీజేపీ అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సేవా స్ఫూర్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రక్తదానం మహాదానం అని, మనం అందించే రక్తం అత్యవసర పరిస్థితుల్లో ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్యం అవసరమైన సమయంలో రక్తం కొరత లేకుండా ఉండేందుకు ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. యువత రక్తదానంపై అవగాహన పెంచుకుని సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.దినేష్ కులాచారి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన నిలుస్తున్న సమర్థవంతమైన నాయకుడని నాయకులు కొనియాడారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం




అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, అవసరమైన సందర్భాల్లో ప్రజల తరఫున పోరాటాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.జన్మదిన వేడుకలను కేవలం సంబరాల కు పరిమితం చేయకుండా రక్తదానం వంటి సేవా కార్యక్రమం నిర్వహించడం దినేష్ కులాచారి సేవా స్ఫూర్తికి ప్రతీక అని నాయకులు అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే సమాజ సేవకు ప్రాధాన్యతనివ్వడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్, బీజేపీ ప్రధాన కార్యదరులు బాబు రావు, అధ్యక్షుడు ప్రభాకర్, సీనియర్ నాయకులు కర్క గంగారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు

## పేద ఆడపడుచు పెళ్లికి పుస్తె మట్టెలు అందజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి

కామారెడ్డి, జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (జనం సాక్షి) మద్దికుంట గ్రామానికి చెందిన కట్ట సప్న వివాహ వేడుకకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి హాజరై పుస్తె మట్టెలు అందజేశారు. మద్దికుంట శివాలయ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, ఆడపడుచులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పేద కుటుంబాల్లో జరిగే వివాహాలకు తమ వంతు సహకారం అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.కట్ట సప్న వివాహానికి పుస్తె మట్టెలు అందజేసి, నూతన వధూవరుల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆయన ఆకాంక్షించారు. పేద కుటుంబాల ఆడపడుచుల వివాహాలకు అవసరమైన సహాయ



సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రామారెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, డీసీసీ జనరల్ సెక్రెటరీ జూలూరి సుధాకర్, కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మున్సిపల్స్, కౌన్సిలర్ గడ్డమీది మహేష్, మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్, కోటి, పండు శ్రీకాంత్, శశి, మున్ను, రాహుల్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి ప్రధాన లక్ష్యం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31( జనం సాక్షి)**ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని సత్వరమే పరిష్కరించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు.సోమవారం కామారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్ ఆధ్వర్యం లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన 67 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ప్రజల నుంచి అందే ప్రతి వినతిపై ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా స్పందించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు .దరఖాస్తుదారుల సమస్యలను పూర్తిగా తెలుసుకుని, ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని అన్నారు. వివిధ శాఖలకు సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం పాటిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు పంపించి, వాటి పరిష్కార పురోగతిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశిం చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పాండు, శిక్షణ కలెక్టర్ రవితేజ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**సిరికొండ, ఆగస్టు 31(జనం సాక్షి ):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సిరికొండ మండలంలోని పెద్ద వాల్గొట్, పోత్నూర్, కొండూరు గ్రామాల్లో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానిక నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి సహకారంతో గ్రామస్థాయిలో నిర్వహించారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందించడంతో పాటు రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత, సౌలభ్యం తీసుకురావడమే లక్ష్యంగా స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని నాయకులు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.పెద్ద వాల్గొట్ గ్రామంలో సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్ రావు, ఉపసర్పంచ్ తలకట్ల రాము, గ్రామశాఖ అధ్యక్షుడు సురేందర్, కిసాన్ కేత్ అధ్యక్షుడు గాదారి నర్సారెడ్డి, జీపీ ఓ నవీన్, రేషన్ డీలర్ రమశేఖర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు లియాకత్ అలీ, జె. నర్సారెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.పోత్నూర్ గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ మహిపాల్ యాదవ్, ఉపసర్పంచ్ లింగం, వార్డు సభ్యులు పిలేట్ల గంగాధర్, సాయికుమార్, సాయిలు తదితర గ్రామస్థాయి పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.కొండూరు గ్రామంలో సర్పంచ్ నర్మాల లత భాస్కర్, గ్రామశాఖ అధ్యక్షుడు గర్గుల రాములు, ఉపసర్పంచ్ వడ్ల గాయత్రి లక్ష్మణ్, నాయకులు సల్ల రాజారెడ్డి, సురేష్, చిన్నారెడ్డి, రాంరెడ్డి,రేషన్ డీలర్లు నందు, రాజు పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.మూడు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొని ప్రభుత్వ నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు గ్రామస్థాయిలో సులభంగా అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని నాయకులు పేర్కొన్నారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి




**జమ్మికుంట, ఆగస్టు 31 (జనం సాక్షి):**ఎన్నికలకు ముందు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చిందని వెంటనే హామీలు అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం రోజున సిపిఎం పార్టీ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలలుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు గ్రామాలను, ప్రభుత్వ పాఠశాలలను, ఆసుపత్రుల ను సందర్శించడం జరిగిందన్నారు. ప్రభుత్వ బడుల్లో అనేక సమస్యలు ఉన్నాయనీ, ముఖ్యంగా విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా పూర్తిస్థాయిలో అధ్యాపకులు లేరన్నారు. అనేక ప్రభుత్వ బడుల్లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, స్వీపర్స్, అటెండర్స్ లేరన్నారు. క్లాస్ రూమ్స్ శిథిలావస్థలో ఉన్నాయని. కొన్ని స్కూళ్లలో పెద్ద చెట్లు ఉండడం మూలంగా ఈదురు గాలులకు విరిగిపడితే పెద్ద ఎత్తున ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. ప్రైవేటు బడుల్లో ఇష్టారితిన ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ ఆసుపత్రు ల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు. పేషెంట్లకు కావలసిన మందులు లేవని ,సమయాని కి డాక్టర్లు, సిబ్బంది రావడం లేదన్నారు.ప్రైవేటు ఆసుపత్రుల్లో దోపిడి విపరీతంగా పెరిగిపోయి ందన్నారు. అర్హులైన పేదలకు రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్, మండల కమిటీ సభ్యులు రావుల ఓదెలు, చేరాలు, రమేష్, సాయిరార్,, హరీష్, సమ్మయ్య, ఖలీల్ పాషా, ఉడుత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలి



**ముస్తాబాద్ ఆగస్టు 31 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో రైతులకు యూరియా కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని కోరుతూ బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు.యూరియా యాప్‌లో సరిపడా లభ్యత చూపకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, మండలంలోని అన్ని మందుల, ఫర్టిలైజర్ షాపులతో పాటు కో-ఆపరేటివ్ సొసైటీలు, సహకార సంఘాల ఆధ్వర్యంలో కూడా యూరియాను అందుబాటులో ఉంచాలని నాయకులు కోరారు.మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమ ంలో ముస్తాబాద్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఏద్దండీ నర్సింహా రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ బత్తుల అంజయ్య, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, సీనియర్ నాయకులు చెవుల మల్లేశం యాదవ్, తాళ్ల రాజు, కంచం నర్సింలు, పార్టీ సోషల్ మీడియా వారియర్స్ పరిదిపేట వెంకటేష్, ఎల్లం, దీ=నా యువ నాయకుడు, న్యాయవాది కొమ్ము కృష్ణ తదితరులు పాల్గొన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా సరఫరాను సులభతరం చేయాలని నాయకులు అధికారులను కోరారు.

## ఇల్లందకుంట ఆలయ ఇన్చార్జి ఈవోగా సదయ్య



**ఇల్లందకుంట, ఆగస్టు 31 (జనం సాక్షి)** అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఇన్చార్జి ఈవోగా ఓదెల ఆలయ ఈవో బి సదయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇల్లంతకుంట ఆలయ ఈవో గా ఉన్న కందుల సుధాకర్ బదిలీపై వెళ్లడంతో బి సదయ్యకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లా ఓదెల ఆలయ ఈవోగా విధులు నిర్వహిస్తున్న తనకు ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఇన్చార్జి ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించిందని ఆలయ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అభివృద్ధి విషయంలో రాజీపడకుండా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని స్థానిక సిబ్బందితో కలిసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం ఈవో కందుల సుధాకర్ బాధ్యతలు స్వీకరించిన సదయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఇన్చార్జి ఈవోగా బాధ్యతలు స్వీకరించిన బి సదయ్యను ఆలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## గన్నేవారిపల్లెలో పౌర హక్కుల దినోత్సవం

**ముస్తాబాద్ ఆగస్టు 31 (జనం సాక్షి )**ముస్తాబాద్ మండలం గన్నవారిపల్లె గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ రేసు రఘు అధ్యక్షతన ఎస్సీ ఎస్టీ అంటరానితనం నిర్మూలనకై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పౌర హక్కుల దినోత్సవం గన్నె వారి పల్లెలో అధికారులు మరియు ప్రజలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు గ్రామంలో ఎలాంటి అస్పృశ్యత అంటరానితనం లేదని ప్రజలందరూ కలిసికట్టుగా ఉంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రఘు, ఉపసర్పంచ్ కోదాటి రాజు, జిపిఓ రమేష్, ఆర్ ఐ ప్రవీణ్ ,పోలీస్ అధికారి భూమయ్య అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు రేసు కిషన్, వార్డు సభ్యులు దేవేందర్, చందు, శృతి కిషన్ రజిత, శ్రీనివాస్, పలువురు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు

# స్మశాన వాటిక రోడ్డును కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**ఆర్మూర్,ఆగస్ట్ 31(జనంసాక్షి):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 26,27వ వార్డు రాజారాం నగర్ కాలనీ వాసులు స్మశాన వాటిక రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం చేసిన స్థలాన్ని కాపాడాలని ప్రజావాణి సబ్ కలెక్టర్,ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఫిర్యాదు చేశారు.ఎంపీడీవో బలే శివాజీకి, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుకు ఫిర్యాదు పత్రాన్ని అందించారు.స్మశాన వాటికకు వెళ్ళే రోడ్డును మోహినుద్దీన్ అనే వ్యక్తి కబ్జా చేసి ఇంటి నిర్మాణం పూర్తి చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.స్మశాన వాటికకు వెళ్ళే రోడ్డు ఇరుకుగా ఉన్నందున మృతదేహాలను,అంత్యక్రియలకు తీసుకువెళ్ళే సమయంలో అన్ని కాలనీలా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.రోడ్డును ఆక్రమించి చేసిన ఇంటి నిర్మాణం కూల్చేసి రోడ్డు స్థలాన్ని కాపాడాలని కోరారు

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 జనం సాక్షి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 159 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీఆర్ఓ గీత, డీఆర్డీఓ సాయన్న, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ శ్రీశైలంలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాల ని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### రుద్రంగిలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్

**రుద్రంగి ఆగస్టు 31 జనం సాక్షి** రుద్రంగి మండల కేంద్రంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్ జి ఎఫ్ క్రీడల ఎంపిక సెప్టెంబర్ 2, 3 తేదీలలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి రామకృష్ణ తెలిపారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) రుద్రంగిలో ఈ ఎంపికలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు .సీనియర్, జూనియర్ కేటగిరీలలో బాలబాలికలకు వేర్వేరుగా కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాలలో క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు స్పందించి తమ పాఠశాలల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను తప్పక పాల్గొనేలా చూడాలని కోరారు.ఈ ఎంపికలను స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు హనుమంతు ఆధ్వర్యంలో మండల వ్యాయామ ఉపాధ్యాయ బృందం నిర్వహిస్తుందని తెలిపారు.

# జిల్లా కేంద్రంలోని ఖలీల్‌వాడిలో దయనీయం పార్కింగ్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 జనం సాక్షి:**నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దినదినం పార్కింగ్ సమస్య ప్రజలకు ఇబ్బందులను కలుగజేస్తుంది.నిత్యం లక్షలాది మందితో కిటకిటలాడే ఖలీల్వాడిలో ఆసుపత్రులన్నీ ఒకే చోట ఉండడంతో వాహనాలు రోడ్ల పైన పార్కింగ్ చేయడంతో పాదాచారులకు ఇతర వాహనాలపై వచ్చే రోగులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని జిల్లా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖలీల్ వాడి లోని ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు ఆసుపత్రి ముందర ఉదయం 9:30 నుండి రాత్రి 8 గంటల వరకు విపరీతమైన రద్దీ వాహనాల పార్కింగ్ తో ఆ మార్గం గుండా వెళ్లే వారికి అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, లక్షల రూపాయలు ఆర్జించే వైద్యులు పార్కింగ్ కోసం స్థలాలను ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. ఆసుపత్రులు ఒక దగ్గర పార్కింగ్ స్థలాలు మరో దగ్గర ఉండడంతో సదరు రోగులు ఇతరులు ఆసుపత్రుల ముందరే వాహనాలు నిలపడంతో రోడ్డు పూర్తిగా బ్లాక్ అవ్వడంతో అట్టి మార్గం పూర్తిగా మూసుకుపోయి రాకపోకలకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో తమ బాధను ఎవరితో పంచుకోవాలో తెలియడం లేదని మదన పడుతున్నారు. ట్రాఫిక్ సిబ్బంది ఇదే మార్గం గుండా వెళుతూ చోద్యం చూస్తున్నారు తప్ప ఆసుపత్రి యాజమాన్యాలకు గాని వైద్యులకు గాని ఎలాంటి సూచనలు చేయకపోవడం ట్రాఫిక్ క్లియర్ చేయకపోవడంతో సదరు వైద్యులు ట్రాఫిక్ సిబ్బంది లోపాయికారి ఒప్పందానికి పూనుకొని ఉంటారని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ ఇబ్బందిని సిబ్బంది క్లియర్ చేయించాలని ఆసుపత్రుల ముందర వాహనాలు నిలపకుండా రోడ్డు క్లియర్ గా ఉండేటట్లు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు ట్రాఫిక్ సిబ్బందిని కోరుతున్నారు.

# మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (జనం సాక్షి ) జిల్లా కేంద్రంలోని 13వ వార్డులో వనమహోత్సవం, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించాలని పిలుపునిచ్చారు. "ఈరోజు మనం మొక్కను రక్షిస్తే.. రేపు అది మన భావితరాలను రక్షిస్తుంది" అని పేర్కొన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నిర్మించవచ్చని తెలిపారు. అనంతరం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చైర్‌పర్సన్ తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజా సంక్షేమానికి కూడా ప్రాధాన్యతనిస్తూ వార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు. ప్రజలు కూడా ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములై తమ పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చగా ఉంచేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీఈ హన్మాంతరావు, కౌన్సిలర్లు లలిత చిట్టిబాబు, అంజాద్, వాజిద్, బబ్లు, జావీద్, సిద్దిక్, సత్యం, భాస్కర్ గౌడ్, మున్సిపల్ అధికారులు అక్తర్, వార్డు ఆఫీసర్ వినయ్, ప్రభుత్వ పాఠశాల మరియు కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థులు, ఆశా వర్కర్లు, వార్డు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార నాణ్యత పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31( జనం సాక్షి)**హోటళ్లు, రెస్టారెంట్లు నిర్వహించే యజమానులు ఆహార నాణ్యతతో పాటు పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆహార భద్రతాధికారి జి. విక్రమ్ సూచించారు. సోమవారం కామారెడ్డి పట్టణంలోని న్యూ బస్‌స్టాండ్ పరిసరాల్లో ఉన్న పలు హోటళ్లు, రెస్టారెంట్లను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆహార పదార్థాల తయారీ, నిల్వ విధానం, వంటశాలల పరిశుభ్రత, వినియోగిస్తున్న పరికరాలను పరిశీలించారు. తనిఖీల్లో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్ల వంటశాలలు అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. అలాగే ఆహార పదార్థాల తయారీలో స్టెయిన్‌లెస్ స్టీల్ కత్తులకు బదులుగా ఇనుప కత్తులను వినియోగిస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు.ఆహార పదార్థాల తయారీ, విక్రయాల్లో పరిశుభ్రతా ప్రమాణాలను పాటించాలని హోటల్, రెస్టారెంట్ యజమానులకు సూచించారు. నిబంధనలు పాటించని యజమానులకు మెరుగుదల నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నోటీసుల్లో పేర్కొన్న సూచనలను నిర్దేశిత గడువులోగా అమలు చేసి వంటశాలల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని ఆదేశించారు.తనిఖీల్లో గుర్తించిన లోపాలను నిర్ణీత సమయంలోగా సరిదిద్దకపోతే ఆహార భద్రతా నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జి. విక్రమ్ హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందేలా హోటళ్లు, రెస్టారెంట్లలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.



# విముక్త జాతుల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి



**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి ఆగస్టు 31( జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విముక్త జాతుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు జరిగిన ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ విక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డిప్యూటీ కలెక్టర్ శ్రీ రవి తేజతో పాటు బీసీ సంక్షేమ శాఖ అధికారులు, బీసీ సంఘాల నాయకులు, సంచార జాతులు, విముక్త జాతుల ప్రతినిధులు పాల్గొన్నారు. విద్య, ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ మాట్లాడుతూ సంచార, విముక్త జాతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధికి అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకోవడం ద్వారా ఆయా వర్గాలు సామాజికంగా మరింత అభివృద్ధి సాధించాల ని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలు సమానంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు సమన్వయం తో కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం అలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి నర్సయ్య, ఏబీసీడీఓ చక్రధర్‌తో పాటు సాపా శివరాము, కొత్తపల్లి మల్లయ్య, రాజయ్య, నీల నాగరాజు, మొండి శ్రీనివాస్, నాగరాజు, మందుల శ్రీనివాస్, జనార్ధన్, లక్ష్మణ్, లింబాద్రి, నరేష్, స్వప్న, అశ్వక్, శాంతయ్య, శ్రీకర్ తదితర బీసీ సంఘాల నాయకులు, సంచార జాతులు మరియు విముక్త జాతుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్పంచ్ మామిడి రాజు జన్మదిన వేడుకలు



**ఇల్లంతకుంట, ఆగస్టు 31 (జనంసాక్షి):** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మామిడి రాజు జన్మదిన వేడుకలు సోమవారం బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. యువజన సంఘాల అధ్యక్షులు రేగుల కార్తీక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు గ్రామస్తులు, వివిధ గ్రామాల సర్పంచులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యువజన సంఘాల సభ్యులు ప్రత్యేకంగా క్రేన్ సహాయంతో భారీ గజమాలను ఏర్పాటు చేసి సర్పంచ్ రాజును ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. యువజన సంఘాల సభ్యులు, అభిమానులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇల్లంతకుంట గ్రామ ఉపసర్పంచ్ మూగు నాగరాజ్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సర్పంచ్ మామిడి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు.

# హామీలపై కనీసం ఊసెత్తని వారికి కార్మికుల సమస్యలపై మాట్లాడే అర్హత ఉందా



**8వ కాలనీ (జనంసాక్షి)ఆగస్టు 31:** సింగరేణి కార్మికుల మారు పేర్ల సమస్యను పరిష్కరిస్తామని, కార్మికులకు ఇన్‌కమ్ ట్యాక్స్ భారం లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి బహిరంగంగా ప్రకటించినప్పటికీ, ఆ హామీల అమలుపై కనీసం ప్రశ్నించని వారికి ఇప్పుడు కార్మికుల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిదని ~ా×ుఖజ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి. రావు ప్రశ్నించారు. 8వ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీబీజీకేఎస్‌పై పలు విమర్శలు, ఆరోపణలు చేశారు. 11 ఏళ్లలో ఏం సాధించారు? సింగరేణిలో గతంలో గుర్తింపు సంఘంగా ఉన్న సమయంలో టీబీజీకేఎస్ సాధించిన ఘనత ఏమిటో కార్మికులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని, సింగరేణి ప్రాంతంలోని మాజీ ఎమ్మెల్యేలే ఆ విషయాలను చెబుతారని వై.వి. రావు అన్నారు. సింగరేణిలో జరిగిన పరిణామాల కారణంగానే తాము ఓడిపోయామని 11 మంది ఓడిపోయిన ఎమ్మెల్యేలు కేసీఆర్‌కు చెప్పినట్లు పేర్కొంటూ, ఆ విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. కరోనా సమయంలో కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు, కేంద్ర ప్రభుత్వ సూచనలు ఉన్నప్పటికీ ఉద్యోగాల తొలగింపులు జరిగాయని ఆరోపించారు. అప్పట్లో స్పందించని వారు ఇప్పుడు కార్మికుల హక్కుల గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొత్త బావుల విషయంలోనూ విమర్శలు సింగరేణిలో 11 సంవత్సరాల కాలంలో ఒక్క కొత్త బావిని కూడా తీసుకురాలేదని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రెండు బావులకు టెండర్లు పిలిచిన సమయంలో సింగరేణి టెండర్లలో పాల్గొనకుండా, ఆ బావులు ప్రైవేట్ వ్యక్తులకు వెళ్లే పరిస్థితి కల్పించారని విమర్శించారు. స్ట్రక్చర్ సమావేశాలపై సవాల్2017 నుంచి 2022 వరకు ఐదేళ్ల కాలంలో ఒక్క స్ట్రక్చర్ మీటింగ్ కూడా నిర్వహించలేని వారు ఇప్పుడు స్ట్రక్చర్ సమావేశాల గురించి మాట్లాడటం సిగ్గుచేటని వై.వి. రావు వ్యాఖ్యానించారు. గత రెండు సంవత్సరాల్లో జరిగిన ఐదు స్ట్రక్చర్ సమావేశాల్లో సాధించిన అంశాలను కలపత్రంలో ఇస్తామని, గతంలో తాము ఏం సాధించామో కూడా చెప్పాలని సవాల్ చేశారు ఈ సమావేశంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కందుకూరి రాజారత్నం, బ్రాంచ్ కార్యదర్శి గంధం సాంబశివరావు, సహాయ కార్యదర్శులు శ్యాంసన్, ఆవుల రవికుమార్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ అన్నారావు, =+–3 బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఖు రావుతో పాటు పిట్ సెక్రటరీలు మోటపలుకుల మహేందర్, సెగ్గం శంకర్, కుమారస్వామి, ఇప్ప గంగాధర్, మల్లేష్, గంధం శ్రీనివాస్, అక్రం, ఖచీ రెడ్డి, అల్లి రమేష్ బాబు, రోహిత్ రెడ్డి, రాకేష్, లక్ష్మీనారాయణ, మల్లేష్, జాడి ఆంజనేయులు, ఎల్కపల్లి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపల్లి మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడిగా దుగ్గినాల రవీందర్



**జమ్మికుంట, ఆగస్టు 31 (జనం సాక్షి):**జమ్మికుంట మండలం జగ్గయ్యపల్లి గ్రామంలో మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్ష,ఉపాధ్యక్ష,డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు జిల్లా నుండి వచ్చిన అధికారి నియామక పత్రాన్ని అందజేశారు. అధ్యక్షునిగా దుగ్గినాల రవీందర్,ఉపాధ్యక్షుడిగా నిమ్మల సంపత్,కోశాధికారిగా నిమ్మల రవీందర్,సభ్యులుగా దుగ్గినాల సంపత్, దుగ్గినాల కొమురయ్య,నిమ్మల సంపత్,గుడెపు రవి,నిమ్మల సంపత్ ,సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని,మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు రమేష్,ముదిరాజ్ కుల నాయకులు అధక సంఖ్యలో పాల్గొన్నారు

## హామీల అమలులో వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన విఫలం



**రుద్రంగి ఆగస్టు 31 (జనం సాక్షి)**హామీల అమలులో 1000 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పూర్తిగా విఫలమైందని బీఎస్పీ నాయకులు విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పెన్షన్లు రూ. రెండు వేల నుండి రూ. నాలుగు వేల కు పెంచుతామని, సన్న వడ్లకు రూ.5 వందల బోనస్ ఇస్తామని రైతులను, రూ.5 వందల కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజలను ప్రజా ప్రభుత్వం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. వృద్ధులకు, బీడీ కార్మికులకు వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుంటే, ఫెర్టిలైజర్ యాప్ వల్ల మరింత ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఫెర్టిలైజర్ యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెయ్యి రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైన ప్రభుత్వానికి సంబరాలు జరుపుకునే అర్హత లేదని, ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు దయ్యాల ఉదయ్, మండల ఉపాధ్యక్షుడు ఏనుగందుల సతీష్, రుద్రంగి గ్రామ అధ్యక్షుడు నల్ల నవదీప్, గ్రామ ప్రధాన కార్యదర్శి లింగాల రవీందర్, బీఎస్పీ నాయకులు మల్యాల మహేష్, కట్కూరి హనుక్, దయ్యాల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కుటీర పరిశ్రమ ఏర్పాటు అభినందనీయం



**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 31 (జనంసాక్షి)**మహిళలకు ఇంటివద్దే ఉపాధి కల్పించేలా కుటీర పరిశ్రమ ఏర్పాటు చేయడం అభినందనీయమని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూర దేవరాజు అన్నారు. సోమవారం స్థానిక బీ,వై, నగర్‌లోని ఏసుక్రీస్తు శిష్య బృందం చర్చిలో పాస్టర్ జాన్ ఆధ్వర్యంలో దీపాల వత్తుల తయారీ మిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ, వత్తుల తయారీ ద్వారా మహిళలు ఇంటివద్దే రోజుకు ఐదు వందల రూపాయల నుంచి వెయ్యి రూపాయల వరకు సంపాదించే అవకాశం ఉందన్నారు. జాన్ హైజగ్ కొనుగోలు చేసి వారికి ఉపాధి కల్పించారని అందరూ వినియోగించుకోవాలని, ఆర్థికంగా లాభ పడాలని, ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వెళ్లే మహిళలకు ఇలాంటి అవకాశాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగరి అనిల్, ఆడెపు ప్రసాద్, సూర రాజు, రమేష్, మల్లేశం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మండల స్థాయి ఎస్జిఫ్ పాఠశాల క్రీడా పోటీలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 31(జనంసాక్షి)** వేములవాడ అర్బన్ మండల స్థాయి ఎస్జిఫ్ పాఠశాల క్రీడా పోటీలను నేటి నుండి 3 వరకు నాంపల్లిలోని నిర్మల పాఠశాలలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి బాణాల సదానందం సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేటి నుండి బాలికల అండర్-14, అండర్-17 విభాగాల్లో కబడ్డీ మరియు ఖో-ఖో పోటీలు, బుధవారం బాలుర అండర్-14,అండర్-17 విభాగాల్లో కబడ్డీ మరియు ఖో-ఖో పోటీలు,గురువారం బాల బాలికలకు అథ్లెటిక్స్ మరియు వాలీబాల్ పోటీలునిర్వహించ బడతాయన్నారు .వయస్సు అర్హతలు.అండర్-14 లో 2013 తర్వాత జన్మించిన విద్యార్థులుఅర్హులని,అండర్-17లో 2010 తర్వాత జన్మించిన విద్యార్థులు అర్హులన్నారు.మండల పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ క్రీడా పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.పూర్తి వివరాలకు మండల కన్వీనర్ హమీద్ 9133947242, నాంపల్లి శ్రీనివాస్ 9493207017, లింగంపల్లి రవి 91778 86279 లను సంప్రదించ గలరన్నారు.

## గుండారంలో పౌర హక్కుల దినోత్సవం



**కమాన్ పూర్, ఆగస్టు 31, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ స్రవంతి, ఏఎస్ఐ రహీం, పంచాయతీ కార్యదర్శి బి. ప్రసాద్, జిపిఓ కృష్ణ, వార్డు సభ్యులు సదయ్య, దేవయ్య, కృష్ణ, అంబటి కనకయ్య, కుక్క రవి, వడ్లకొండ శంకరయ్య, అభిలాష్, వంశి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఐదుగురు సింగరేణి ఉద్యోగులకు ఘన సన్మానం



**8వ కాలనీ (జనంసాక్షి) ఆగస్టు 31**: సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 కృషి భవన్‌లో సోమవారం ఐదుగురు ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంక్షేమ అధికారి సాయికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులను యాజమాన్యం, కార్మిక సంఘాల నాయకులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. సింగరేణి సంస్థలో నిరంతరాయంగా, క్రమశిక్షణతో సేవలందించి పదవీ విరమణ పొందిన ఈపీ ఆపరేటర్ నసీముద్దీన్ ఖాన్, జనరల్ అసిస్టెంట్లు జక్కుల సత్తయ్య, వీరవల్లి వెంకటేశ్వరరావు, హెడ్ ఓవర్‌మెన్ మాదాసి రామ్మూర్తి, డంప్‌మన్ బొంపల్లి యాదగిరిరావులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారులు మాట్లాడుతూ సింగరేణి బొగ్గు ఉత్పత్తి, సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ఉద్యోగ జీవితంలో అత్యంత విలువైన కాలాన్ని సంస్థ అభివృద్ధి కోసం కేటాయించి సేవలందించిన ఉద్యోగుల సేవలను యాజమాన్యం ఎల్లప్పుడూ స్మరించుకుంటుందని తెలిపారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-2 ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, యూనియన్ నాయకులు సాంబశివరావు, గని మేనేజర్ సంపత్ కుమార్, అధికారులు మహేందర్, పెద్ది నరసింహులు, ప్రాజెక్ట్ అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, తోటి సిబ్బంది, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా నిలిచిన పల్లె దావకాన సెప్టిక్ ట్యాంక్ నిర్మాణంపై గ్రామస్తుల ఆందోళన




**కామారెడ్డి, జిల్లా ప్రతినిధిఆగస్టు 31 (జనంసాక్షి)**కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు టెక్రియాల్ గ్రామంలో నిర్మించిన బస్తీ దవాఖాన భవనం అసంపూర్తి పనులతో ప్రారంభానికి నోచుకోక పోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో నిర్మించిన ఈ బస్తీ దవాఖానను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు .ప్రధానంగా బస్తీ దవాఖానకు అవసరమైన సెప్టిక్ ట్యాంక్‌ను సరైన పద్ధతిలో నిర్మించకుండా, రింగులతో ఏర్పాటు చేసి వదిలివేయడం పట్ల గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దవాఖాన పరిసర ప్రాంతంలో ప్రజలు తరచుగా సమావేశాలు నిర్వహించడంతో పాటు పింఛన్ల పంపిణీ, ఆరోగ్య శిబిరాలు, మరియు ఇక్కడ రెండు అంగన్వాడి కేంద్రాలు ఉండడం వల్ల చిన్నపిల్లలకు ఇబ్బందులు ఎదురవుతాయి. అలాగే అక్కడ ఉన్న ఇండ్లలో వారికి కూడా ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉంది కాబట్టి దీనిపై కౌన్సిలర్ పై అధికారులను సంప్రదించి, సమస్యను పరిష్కరించాల ని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుంటారు. ఇలాంటి ప్రదేశంలో రింగులతో సెప్టిక్ ట్యాంక్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు, భద్రతాపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని స్థానిక కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్తులు, ప్రజల మధ్యలో రింగులతో సెప్టిక్ ట్యాంక్ ఏర్పాటు చేయకుండా, నిబంధనలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో సెప్టిక్ ట్యాంక్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. బస్తీ దవాఖాన భవనంలో మిగిలిపోయిన పనులను కూడా వెంటనే పూర్తి చేసి, అవసరమైన అన్ని వసతులు కల్పించిన అనంతరం ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రజల ఆరోగ్య అవసరాల కోసం నిర్మించిన బస్తీ దవాఖానను నిరుపయోగంగా ఉంచకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. సెప్టిక్ ట్యాంక్‌తో పాటు మిగిలిన అసంపూర్తి పనులను పూర్తి చేసి, బస్తీ దవాఖానను త్వరితగతిన ప్రారంభిస్తే స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, స్థానికులు తదితరులు పాల్గొని బస్తీ దవాఖానను అన్ని వసతులతో ప్రారంభించాలని కోరారు.

# అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 31 (జనంసాక్షి);**ప్రజావాణిలో ప్రజలు సమర్పించే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(ఐడీఓసీ) లోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 162 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 04 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి,పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 04 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. మండలాల్లో స్వీకరణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓలు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలాల వారీగా దరఖాస్తులు వివరాలు,బోయినపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి 07,చందుర్తి మండలం 0, ఇల్లంతకుంట మండలం 08,గంభీరావుపేట మండలం 10,కోనరావుపేట మండలం 08,ముస్తాబాద్ మండలం 20,రుద్రంగి మండలం 0,తంగళ్లపల్లి మండలం 12,వీర్నపల్లి మండలం 07,వేములవాడ అర్బన్ మండలం 06, వేములవాడ రూరల్ మండలం 04,ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ కార్యాలయానికి 08 చొప్పున వచ్చాయి. ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో 36 ఏళ్ల సేవలకు వీడ్కోలు



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 31, ( జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) కరీంనగర్ రీజనల్ మేనేజర్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) బత్తిని సత్తయ్య 36 ఏళ్ల సుదీర్ఘ సేవల అనంతరం సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ కార్యాలయంలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్తయ్య-మంజుల దంపతులను సంస్థ తరఫున పదవీ విరమణ అభినందన పత్రం, బహుమతితో సత్కరించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ బి. రాజు మాట్లాడుతూ సత్తయ్యకు విధుల పట్ల ఉన్న నిబద్ధత, అంకితభావాన్ని కొనియాడారు. 36 సంవత్సరాల పాటు సంస్థకు అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం కరీంనగర్ బస్‌స్టేషన్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. సోలమన్, రీజనల్ మేనేజర్ బి. రాజు, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు ఎస్. భూపతిరెడ్డి, పి. మల్లేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు సత్తయ్య దంపతులను శాలువాతో సత్కరించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆర్టీసీ సిబ్బంది సైతం సత్తయ్య దంపతులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ ఆర్టీసీలో పనిచేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తన సుదీర్ఘ సేవా కాలంలో సహకరించిన అధికారులు, సహచర సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి. రాజు, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు ఎస్. భూపతిరెడ్డి, పి. మల్లేశం, అకౌంట్స్ ఆఫీసర్ పి. రవికుమార్, కరీంనగర్-1, కరీంనగర్-2 డిపో మేనేజర్లు ఐ. విజయమాధురి, ఎం. శ్రీనివాస్, వివిధ డిపోల సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఉచిత నేత్ర పరీక్షల శిబిరం



**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి ఆగస్టు 31( జనం సాక్షి)**కంటి దానంపై ప్రజల్లో అవగాహన పెంచడం, స్వచ్ఛంద నేత్రదాన ప్రతిజ్ఞలను ప్రోత్సహించడం, కార్నియా దానంపై ఉన్న అపోహలు, మూఢనమ్మకాలను తొలగించడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉచిత నేత్ర పరీక్షల శిబిరం, అవగాహన సదస్సు, నేత్రదాన ప్రతిజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, కార్యాలయానికి వచ్చిన ప్రజలకు నిపుణులైన నేత్ర వైద్యులచే కంప్యూటరీకృత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 175 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించగా, 113 మందికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. అవసరమైన వారికి కంటి ఆరోగ్యంపై వైద్యులు తగిన సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో కంటి చూపును ఆరోగ్యంగా కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దైనందిన జీవితంలో కంటి సంరక్షణ ప్రాధాన్యత, డిజిటల్ స్క్రీన్లను ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల కలిగే కంటి అలసటను నివారించే మార్గాలను వివరించారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. అంధత్వ నివారణలో నేత్రదానం ఎంతో కీలకమని అధికారులు వివరించారు. మరణానంతరం నేత్రదానం ద్వారా అంధులకు చూపు కల్పించే అవకాశం ఉంటుందని, నేత్రదానంపై ప్రజల్లో ఉన్న అపోహలు, మూఢనమ్మకాలను తొలగించి స్వచ్ఛందంగా నేత్రదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పలువురు నేత్రదాన ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటి, ఆప్థాల్మిక్ అధికారులు రవీందర్, హరికిషన్, వైద్యులు డా. మారుతిబాబు, ఆశాలు, అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, కలెక్టరేట్ ఉద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీణవంక ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం



**వీణవంక ఆగస్టు 31(జనం సాక్షి)** వీణవంక ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం పదవీ విరమణ పొందిన రవి సుధాకర్ సేవలు అభినందనీయం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. వీణవంక మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవి సుధాకర్ ప్రభుత్వ వివిధ రంగాల్లో 39 సంవత్సరాలు విధులు నిర్వహించి అనంతరం వీణవంక ఎంపీడీవో గా రవి సుధాకర్ ఆగస్టు 31తేదీ పదవీ విరమణ సోమవారం రోజున స్థానిక ఫంక్షన్ హాల్ లక్ష్మీ గణపతి లోఉద్యోగ విరమణ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఇట్టి పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పి డిప్యూ సీఈవో పవన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయ మండలాల ఎంపీడీవోలు, మండలంలోని,ప్రజాప్రతినిధులు, పూలమాళలు వేసి,శాలువాలు కప్పి,మేమేంటోళ్లు అందజేసి ఘనంగా సన్మానించారు. ప్రతి ఉద్యోగి పదవీ విరమణ పొందిన అనంతరం సమాజ సేవలో ముందుడాలని సూచించారు. తోటి ఉద్యోగులు పదవి విరమణ పొందిన ఎంపీడీవో రవి సుధాకర్, దంపతులకు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభారాణి,స్థానిక సర్పంచ్ సరోజన-రాజేంద్ర ప్రసాద్,మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుకా తిరుపతిరెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు, తోటి ఉద్యోగస్తులు, స్నేహితులు ,అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సదాశివనగర్‌లో హిందీ ఉపాధ్యాయ మండల ఫోరం ఏర్పాటు



**సదాశివనగర్ ఆగస్టు 31 (జనంసాక్షి):**సదాశివనగర్ మండలంలో హిందీ ఉపాధ్యాయుల అభివృద్ధి, హిందీ భాషా వికాసం లక్ష్యంగా హిందీ ఉపాధ్యాయ మండల ఫోరంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఫోరం అధ్యక్షుడిగా ఎండి ఇలియాస్, ప్రధాన కార్యదర్శిగా రమేష్, మహిళా కార్యదర్శిగా శోభారాణి, కోశాధికారిగా మురళీకృష్ణలను నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. హిందీ భాష అభివృద్ధితో పాటు హిందీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. మండలంలోని విద్యార్థుల్లో హిందీ భాషపై ఆసక్తిని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. హిందీ ఉపాధ్యాయ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఇంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సహిందర్‌నాథ్, సలహాదారులు లింగం, ఉపాధ్యక్షులు రమేష్ హాజరై నూతన మండల కమిటీకి అభినందనలు తెలిపారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన విప్ ఆది శ్రీనివాస్



**మేడిపల్లి,ఆగస్టు 31 (జనంసాక్షి):**జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కల్వకోట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి అవసరమైన పనులను ప్రారంభించి, అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణం త్వరగా పూర్తై, గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెంపొందాలని ఆయన అన్నారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం భూమి దాతలు అయిన పానుగంటి గంగారం - లక్ష్మి నర్సు దంపతులను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు.

## ఖర్గేను అవమానించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**కరీంనగర్, క్రైమ్ ఆగస్టు 31(జనంసాక్షి )** :ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పట్ల హల్వాసీలో జరిగిన అవమానాన్ని నిరసిస్తూ కరీంనగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడమైనది. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ ఛైర్మన్ కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. ఖర్గేను అవమానించిన బాధ్యులపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ప్రతిఒక్కరూ పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు, కాంగ్రెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# దళిత సంఘాల జేఏసీ డిమాండ్

**శంకరపట్నం ఆగస్టు 31 జనం సాక్షి**శంకరపట్నం మండల కేంద్రంలోని అసంపూర్తిగా ఉన్న అరుంధతి కళ్యాణ మండపం నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని దళిత సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శంకరపట్నంలోని అరుంధతి కళ్యాణ మండపంలో జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో బలహీన వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేలా నిర్మిస్తున్న కళ్యాణ మండపం పనులు పూర్తికాకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. కేవలం కళ్యాణ మండపంలోని షెడ్డు మాత్రమే నిర్మాణం అయిందని, భోజనశాల, త్రాగునీటి సౌకర్యం, చుట్టూ ప్రహరీ గోడ, నిర్మాణం చేపట్టి పూర్తి హంగులతో కళ్యాణ మండపాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని వారు పేర్కొన్నారు.అరుంధతి కళ్యాణ మండపం నిర్మాణం పూర్తయితే పేద, మధ్యతరగతి కుటుంబాలకు వివాహాలు, ఇతర శుభకార్యాలు నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని



పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరారు.మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి అవసరమైన నిధులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. కళ్యాణ మండపాన్ని అన్ని సౌకర్యాలతో పూర్తిచేసి బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఈ సమావేశంలో మొలంగూర్ మాజీ సర్పంచ్ మోరే శ్రీనివాస్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఆరెపల్లి ఓదెలు, , మాజీ వైస్ ఎంపీపీ పులికోట రమేష్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు బోడ సుధాకర్, టీఏవైఎస్ జిల్లా నాయకుడు బొజ్జ రవి, టీఏవైఎస్ మాజీ మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్, మాజీ సర్పంచ్‌లు ఆడెపు రజిత, కొండ్ర రాజయ్య, దాసారపు భద్రయ్య దళిత సంఘం నాయకులు క్యాదాసి భాస్కర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ తరలించాలి



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 31,( జనం సాక్షి)**నగరంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో అడిషనల్ కమిషనర్ ఆయాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ కారణంగా వర్షాకాలంలో దుర్వాసన, వేసవిలో పొగతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే దానిని తరలించాలని డిమాండ్ చేశారు.నగరంలోని రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా ఉన్నాయని, కొద్దిపాటి వర్షానికే రోడ్లు జలమయమవుతున్నాయని అన్నారు. మున్సిపల్ నల్లాల ద్వారా తాగునీరు సక్రమంగా సరఫరా చేయాలని, సర్వే ఫారాల్లోని తప్పిదాలను సరిచేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. శిథిలావస్థకు చేరిన మున్సిపల్ గ్రంథాలయ స్థానంలో పక్కా భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీపీఎం నగర కమిటీ సభ్యులు వట్టి జగదీష్, నాయకులు రోహిత్, పాతూరి లింగారెడ్డి, గుర్రం రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## పేరపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**కమాన్ పూర్, ఆగస్టు 31, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామపంచాయతిలో సర్పంచ్ బొంగోని సదయ్య ఆధ్వర్యంలో పులిపాక స్వరూప కు మంజూరైన ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంగోని,సదయ్య, చెన్నోజు రాజయ్య, దీకొండ వెంకటేశం, దళిత సంఘం నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ పాఠశాలకు కెంట్ వాటర్ ఫ్యూరిఫైర్ బహూకరించారు



రాయికల్ ఆగస్టు 31 జనం సాక్షి :కుర్మపల్లి ప్రాథమిక పాఠశాల పిల్లలకు త్రాగడానికి పరి శుభ్రమైన నీరు ఆరోగ్యానికి మంచిదని దాత గ్రామ సర్పంచ్ మ్యాకల మల్లేశం గారు అన్నారు. రూపాయల .18000/- విలువ గలిగినకెంట్ వాటర్ ఫ్యూరిఫైర్ ను పిల్లలు త్రాగడానికి కొరకు పాఠశాలకు బహుకరించారు. ప్రధానోపాధ్యాయులు ఎలిగట్టటి రాజకిశోర్ గారు దాత గ్రామ సర్పంచ్ మల్లేశం గారిని ఘనంగా సన్మానించారు. ఈరోజు వారే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప్ప సర్పంచ్ పుల్ల లత-మల్లేష్, వార్డసభ్యులు దయ్యాల మధుకర్, పుల్ల తిరుపతి ప్రధానోపాధ్యాయులు ఎలిగట్టటి రాజకిశోర్, ఉపాధ్యాయురాలు వోడ్నాల ప్రియాంక, దయ్యాల మంజుల, పుల్ల తిరుమల, మ్యాకల లావణ్య, దయ్యాల స్వరూప,పుల్ల రజిత, పుల్ల మంగ, శెట్టి అనుష్య, పుల్ల పద్మ, పుల్ల మహేశ్వరి, పుల్ల మనస,తుప్పతి గంగాజల గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు..

# ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 జనం సాక్షి** :ఇందూరు: ప్రభుత్వాసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ నిధులను కేవలం 20 శాతం మాత్రమే చెల్లిస్తున్నారని, వీటిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్న పేదలు తమ కార్యాలయంలో సంప్రదిస్తే ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేస్తామన్నారు. ఉత్తమ చికిత్స అందేలా చూస్తామన్నారు. అలాగే హైదరాబాదులోని బీబీనగర్ లో గల ఏయిమ్స్ లో అత్యాధునిక వైద్య సేవలు ఉన్నాయని గుర్తు చేశారు. అలాగే నిమ్స్ లో చికిత్స పొందే వారికి తన ద్వారా ఎల్ఓసి అందజేయడం జరుగుతుందని



పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కూడా రెండు టిమ్స్ ఆసుపత్రులు నిర్మించారన్నారు. వారి సేవలను కూడా వినియోగించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్ లు మఠం పవన్, రాజేందర్, విజయ మల్లేష్ యాదవ్, కల్పే అర్చనా చిరంజీవి, సీనియర్ నాయకులు ఇప్పకాయల కిషోర్, మాస్టర్ శంకర్, స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్ట్‌లో ఘనంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం

**రామగిరి జనం సాక్షి ఆగస్టు 31:** అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్ట్‌లో సోమవారం పదవీ విరమణ పొందిన ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీ టి. రఘురాం, ఎలక్ట్రికల్ ఫోర్‌మన్ శ్రీ మేకల మల్లేశం, జనరల్ అసిస్టెంట్ శ్రీ కెమెరా చిన్న లింగయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఏరియా ప్రాజెక్ట్స్ జనరల్ మేనేజర్ శ్రీ కొలిపాక నాగేశ్వర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ శ్రీ కొలిపాక నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, శ్రీ టి. రఘురాంతో తనకు ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని, ఉద్యోగ జీవితంలో కలిసి పనిచేసిన అనుభవాలను, తమ మధ్య కొనసాగిన ఆత్మీయ సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రఘురాంతో కలిసి పనిచేసిన రోజులను స్మరించుకుంటూ, సంస్థ అభివృద్ధికి ఆయన అందించిన సేవలను, విధుల పట్ల చూపిన నిబద్ధతను ప్రత్యేకంగా కొనియాడారు.అదేవిధంగా పదవీ విరమణ పొందుతున్న శ్రీ మేకల మల్లేశం, శ్రీ కెమెరా చిన్న లింగయ్యలు సంస్థకు అందించిన సేవలను కూడా ఆయన అభినందించారు. ముగ్గురి సేవలను సంస్థ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని తెలిపారు. పదవీ విరమణ అనంతరం వారు



ఆరోగ్యంగా, ఆనందంగా, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు .కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఉద్యోగులు సంస్థకు అందించిన సుదీర్ఘ సేవలను కొనియాడారు. వారి సేవలను అభినందిస్తూ, భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమ సేవా కాలంలో సహకరించిన అధికారులు, సహోద్యోగులు, కార్మిక సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ ఉద్యోగ జీవితంలో లభించిన సహకారం, ఆత్మీయతను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ శ్రీ ధూప్ సింగ్, ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ అధికారి శ్రీ బండి సత్యనారాయణ, ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి శ్రీ వై.వి. రావు, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు శ్రీ కోట రవీందర్ రెడ్డి, గని మేనేజర్ శ్రీ హస్తి పెంచలయ్య, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి శ్రీ ఎప్ప గంగాధర్, ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి శ్రీ మండల కొమురయ్యతో పాటు ఏఎల్‌పీ అధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన అధికారికి ఆత్మీయ సన్మానం

**రామగిరి జనం సాక్షి :**సోమవారం జి.ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఉద్యోగ విరమణ పొందిన ఏరియా పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి నీ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియాలోని వివిధ గనుల, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజారెడ్డి సింగరేణి సంస్థలో సుమారు 38 సంవత్సరాల పాటు వివిధ ఏరియాలలో, వివిధ గనులు, విభాగాలలో, వివిధ హోదాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా అడ్రియాల లాంగ్ వాల్ గని లో ప్రాజెక్ట్ ఇంజినీర్ గా విధులు నిర్వహిస్తు పదవి విరమణ పొందిన టి.రఘురామ్



ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, వివిధ గనుల, విభాగాల అధిపతులు ఘనంగా సన్మానించారు. వారు వివిధ హోదాలలో అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజిఎం బండి సత్యనారాయణ, ఏరియా ఇంజినీర్ వి.దూప్ సింగ్, అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు బి.టి.మురళీకృష్ణ,ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫ్యాటింగ్ విభాగాధిపతులు కె.ఐలయ్య, అఫ్సర్ పాషా, ఆర్.రాజేశ్వరి, రవిచరణ్, షబ్బీరుద్దీన్, శ్రీహర్ష, యండి.ఆసిఫ్, మనోజ్ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో 11 ఫిర్యాదులు



**మల్యాల ఆగస్టు 31 (జనం సాక్షి)**మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.గంట వరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 11 ఫిర్యాదులు వచ్చాయని 8 రెవెన్యూ,1 హౌసింగ్,2 పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని నోడల్ ఆఫీసర్ ఎంపిడిఓ స్వాతి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ఎంపీడీఓ స్వాతి, తహసీల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి చత్రపతి శివాజీ యువసేన చేయూత

**కమాన్‌పూర్, ఆగస్టు 31, (జనంసాక్షి ):** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన బర్ల రమేష్ కుమార్తె మచ్చ సుమాంజలి --స్వామి దంపతుల నాలుగు నెలల కుమారుడు తీవ్ర మూర్ఛలతో బాధపడుతూ ప్రస్తుతం రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడు. వైద్య చికిత్సకు సుమారు రూ.12 లక్షలు అవసరమవుతున్నట్లు వైద్యులు తెలిపారు. చిన్నారి చికిత్సకు ఆర్థిక సహాయం అవసరమని తెలుసుకున్న చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో రూ.1,04,346 విరాళాలు సేకరించి సోమవారం జూలపల్లిలోని చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబానికి



అండగా నిలిచి మానవత్వాన్ని చాటిన చత్రపతి శివాజీ యువసేన సభ్యులను అభినందించారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. యువసేన ఆధ్వర్యంలో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం చత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపకులు,సభ్యులు ఎ, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల పించన్ అందించాలని



**ఎడపల్లి, ఆగస్టు 31 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలంలోని బీడీ కార్మికులకు మధ్యలో నిలిపివేసిన పింఛన్లను పునరుద్ధరించి, బీడీ కార్మికులకు పింఛన్ అందించాలని కోరుతూ సోమవారం బీఆర్ఎస్, బీజేపీల ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కుర్నాపల్లి మాజీ సర్పంచ్ దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్, ఎడపల్లి మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ ల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వం ఉన్న పరిస్థితులలో సమగ్ర సర్వే చేసినప్పుడు ఎడపల్లి గ్రామంలో బీడీ కార్మిక జీవన భృతి ఫించన్ లు మండల కేంద్రంలోని 168 బీడీ కార్మికులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి లబ్ధిదారులకు కొన్ని నెలల వరకు పింఛన్ అందించడం జరిగిందని ఆ తర్వాత వాటిని తీసివేయడం జరిగిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే పెన్షన్లను పెంచుతామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు నెరవేర్చిన దాఖలాలు లేవన్నారు. గత రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం ఏ ఒక్క పెన్షన్ ను అందించిన దాఖలాలు లేవని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బీడీ కార్మికులకు పెన్షన్ అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్తాఫ్, గడ్డం శ్రీనివాస్, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# సురక్షితంగా గణేష్ ఉత్సవాలు నిర్వహిద్దాం

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (జనం సాక్షి)** గణేష్ నవరాత్రి ఉత్సవాలు, శోభాయాత్రలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో నిర్వహించాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ప్రజలకు పిలుపునిచ్చారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలు పాటిస్తూ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.కామారెడ్డి కళాభారతీ ప్రాంగణం లో గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, శోభాయాత్రలపై





నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు, బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డితో పాటు మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, పట్టణ పెద్దలు పాల్గొన్నారు.గత ఘటనలు పునరావృతం కాకూడదుగతేడాది మాచారెడ్డి మండలంలో గణేష్ విగ్రహాన్ని తరలించే సమయంలో విద్యుత్ తీగలు తగిలి ఒకరు మృతి చెందగా, కామారెడ్డి ఇంద్రానగర్‌లో విగ్రహ తరలింపు సందర్భంగా ముగ్గురు గాయపడ్డారని ఎస్పీ గుర్తుచేశారు. ఈ ఏడాది ఒక్క ప్రాణం కూడా కోల్పోకుండా, ఎవరికీ గాయాలు కాకుండా ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఒక ప్రాణాన్ని కోల్పోవడం ఆ కుటుంబానికి జీవితాంతం తీరని లోటని, అలాంటి విషాదం మరే కుటుంబానికీ కలగకూడదని అన్నారు.ఉత్సవాలను సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రశాంత వాతావంణంలో నిర్వహించుకోవాలని కోరారు. వదంతులను నమ్మొద్దు.. అనుమానాస్పద వస్తువులపై అప్రమత్తంగా ఉండాలి సోషల్ మీడియా, వాట్సాప్ తదితర మాధ్యమాల్లో వచ్చే దురుద్దేశపూర్వక, రెచ్చగొట్టే సందేశాలు, వదంతులను నమ్మవద్దని ఎస్పీ సూచించారు.అన్నదాన కార్యక్రమాల వద్ద తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చిన్నపిల్లల విషయంలో తల్లిదండ్రులు, నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ సంవత్సరం మన పండుగలో ఆనందమే ఉండాలి విషాదానికి చోటు ఉండకూ డదు. మనందరం కలిసికట్టుగా పనిచేసి ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా జరగకుండా గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిద్దాం. భక్తి మన బలం భద్రత మన బాధ్యత. అందరి సహకారంతో సురక్షిత గణేష్ ఉత్సవాలు మన సంకల్పం అని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పిలుపునిచ్చారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు



**రామగిరి జనం సాక్షి :**రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు సోమవారం గ్రామంలో జరిగిన పలు శుభకార్యాలు, కార్యక్రమాల్లో పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పానుగంటి వీరేశం--శైలజ దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై నూతన గృహంలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామ పూజారి సౌమిత్రి కృష్ణమాచార్యులు--శిరీష దంపతుల కుమార్తెల కర్ణవేదన కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం ముక్కెర సారథి--విజయ దంపతుల ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సెంటినరీ కాలనీలోని తెలంగాణ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పల్లె తిరుమలరావు, పబ్బ రాజమౌళి, సందవేన కుమార్, నగునూరి శ్రీనివాస్, పానుగంటి ప్రశాంత్, జంగేటి కుమార్, మోత్కూరి వెంకన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల పోరాటయోధుడు కీర్తిశేషులు రాజేశ్వరరావు జయంతి వేడుకలు



**కథలాపూర్ ఆగస్టు 31 (జనం సాక్షి )**కథలాపూర్ మండలం భూషన్ రేపు పెట్ గ్రామంలో మాజీ కమ్యూనిస్టు పార్టీ పోరాట పోరాటయోధుడు బడుగు బలహీన వర్గాల రైతు సంక్షేమ నాయకుడు మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ చేన్నమనేని రాజేశ్వర్ రావు జయంతిని పురస్కరించుకుని వారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించిన భూషన్ రావు పేట గ్రామ సర్పంచ్ బద్ధం మహేందర్ రెడ్డి గారు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,గడ్డం శేఖర్,పుంద్ర జనార్దన్,పి .గంగారెడ్డి,పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నర్మాలలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**నర్మాల, ఆగస్టు 31, జనంసాక్షి:**నర్మాల గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి రెడ్డి, ఆర్ఐ సత్యనారాయణ, జీపీఓ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి రుతు పాల్గొన్నారు.గ్రామ సర్పంచ్ అర్చన, ఉపసర్పంచ్ సుదర్శన్, వార్డు సభ్యులు హాజరయ్యారు.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్‌తో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.అలాగే టీఆర్ఎస్, బీజేపీ నాయకులు, గ్రామ పెద్దలు కార్యక్రమానికి హాజరయ్యారు.ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ప్రయోజనాలను ప్రజలకు అధికారులు వివరించారు.కార్డుల పంపిణీతో అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందనున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

# పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం

**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఎన్నికల నోడల్ అధికారి, అదనపు డీసీపీ కె.శ్రీనివాస్,ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు అదనపు డీసీపీ శ్రీనివాస్, ఏసీపీలు నాగేంద్ర గౌడ్,రమేష్,ఏఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో,స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ భీమేష్,ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.ఈ సందర్భం గా పోలీస్ కమిషనర్ ఎన్నికల ప్రక్రియ, ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికలను పారదర్శక ంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నోడల్ అధికారి, ఎన్నికల నిర్వహణ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ ఎన్నికల్లో వివిధ హోదాల్లో పనిచేస్తున్న 70 మంది పోలీస్ అధికారులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, నూతనంగా



ఎన్నికైన రామగుండం కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులకు అభినంద నలు, శుభాకాంక్షలు తెలిపారు.పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘం ప్రతినిధులు తక్షణమే స్పందించాలని సూచించారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి,వాటి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు.పోలీస్ అధికారుల సంఘం సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ,వారి సంక్షేమం కోసం కృషి చేయాలని సీపీ ఆకాంక్షించారు. సంఘం బాధ్యతాయుతంగా, సమన్వయంతో పనిచేస్తూ పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ మాట తప్పదు మడమ తిప్పదు

**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 31 (జనంసాక్షి)**సీ,ఎం,రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన వెయ్యి రోజుల పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా సంబురాలు జరుపుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. నేటితో వెయ్యి రోజుల పాలన సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస,కుటుంబ పాలన పోయి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ,ఇందిరమ్మ రాజ్యంగా ప్రజా పాలన తెచ్చుకున్నారన్నారు. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీ అయినా బి,ఆర్,ఎస్ ప్రజల్లోకి వెళ్లే అర్హత కోల్పోయిందని, తెలంగాణ ప్రజలు ఆ పార్టీని తిరస్కరిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని దగ్గరకు తీసుకుని, ప్రతి ఎన్నికల్లో బి, ఆర్,ఎస్ పార్టీ కుటుంబ పాలనను తిరస్కరించి, ప్రజాపాలన అయినా కాంగ్రెస్ పార్టీకి బాధ్యతలు అప్పగించిందన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు కాలేదని ప్రజల్లోకి వెళితే తరిమి కొడతారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 70 శాతం కూడా నెరవేర్చలేదన్నారు. మూడెకరాల భూమి,




దళిత సీఎం, ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్, ఉచిత విద్య హామీ, రిజర్వేషన్ల హామీలన్నీ మరిచిందని ఎద్దేవా చేశారు. బి, ఆర్, ఎస్, ప్రభుత్వ పాలనలో హామీలన్నీ తుంగలో తొక్కి, “ప్రజల్లోకి వెళతాం- కాంగ్రెస్ పాలన హామీలపై నిలదీస్తాం” అంటే ప్రజలు దగ్గరికి కూడా రానివ్వరని అన్నారు. ు. అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమని. నేత, గీత, రైతన్న ఇతరత్రా ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కల్పించిందని, మహిళా సాధికారత పేరిట మహిళలకు రుణాలు అందించి ఉపాధి చూపించిందన్నారు. బి,సి డిక్లరేషన్ 42 శాతం రాజకీయంగా, విద్యాపరంగా ఉండాలని, అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించింది కాంగ్రెస్ పార్టీ అని మాటతప్పని మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బి,ఆర్,ఎస్ పార్టీ వారు ప్రజల్లోకి వెళ్లి ఛీ కొట్టే పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూరదేవరాజు, , కౌన్సిలర్ శ్రీశైలం, ఆడెపు చంద్రకళ్మ నరసయ్య, బొప్ప దేవయ్య, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కార్యదర్శి పై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మాజీ ఆర్మీ అధికారి

**మేడిపల్లి,ఆగస్టు 31 (జనంసాక్షి):** జగిత్యాల జిల్లా మేడిపల్ల గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా రామడుగు సంతోష్ విధులు నిర్వహించిన కాలంలో గ్రామపంచాయతీకి వచ్చిన నిధులు, జరిగిన ఖర్చులు, చేపట్టిన అభివృద్ధి పనులు, ఎం.బి. రికార్డులు, భవన నిర్మాణ అనుమతులపై సమగ్ర విచారణ జరిపి పంచాయతీ నిధుల లెక్క తేల్చాలని కోరుతూ ప్రజాప్రతినిధి, రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ మెట్టు ప్రకాష్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.నిధులు ఎన్ని వచ్చాయి.. ఎక్కడ ఖర్చయ్యాయి పంచాయతీకి వివిధ ప్రభుత్వ పథకాలు, గ్రాంట్ల ద్వారా వచ్చిన నిధులు సంవత్సరాల వారీగా ఎంత? వాటిలో ఎంత ఖర్చు చేశారు? ఏ పనులకు ఖర్చు చేశారు? అనే వివరాలను పూర్తిస్థాయిలో ఆడిట్ చేయాలని ఫిర్యాదుదారు కోరారు. ప్రతి ఖర్చుకు సంబంధిం చిన బిల్లులు, వోచర్లు, నగదు పుస్తకాలు, లెడ్జర్లు, చెల్లింపు రిజిస్టర్లు, బ్యాంకు లావాదేవీలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారరికార్డుల్లో పనులా.. క్షేత్రస్థాయిలో పనులా పంచాయతీలో చేపట్టిన




అభివృద్ధి పనుల విషయంలో అనుమతులు, అంచనాలు, తీర్మానాలు, సాంకేతిక అనుమతులు, పని పూర్తి ధ్రువీకరణ పత్రాలు, బిల్లులు, ఎం.బి. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. రికార్డుల్లో చూపించిన పనులు వాస్తవంగా జరిగాయా? పనుల పరిమాణానికి అనుగుణంగానే బిల్లులు చెల్లించారా వాటికి సంబంధించిన దరఖాస్తులు, అనుమతి ఉత్తర్వులు, రుసుముల వసూళ్లు, రసీదులు, అనుమతి రిజిస్టర్లలో నమోదు తదితర అంశాలను పరిశీలించాలని ఫిర్యాదులో కోరారు. పంచాయతీకి రావాల్సిన పన్నులు, అనుమతి రుసుములు, ఇతర ఆదాయాలు పూర్తిగా వసూలు చేసి పంచాయతీ ఖాతాలో జమ చేశారా లేదా కూడా తేల్చాలని కోరారు.విచారణలో నిధుల దుర్వినియోగం, ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘన, రికార్డుల్లో అవకతవకలు లేదా విధుల నిర్వహణలో నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మెట్టు ప్రకాష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిధులకు నష్టం జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యుల నుంచి నష్టపరిహారం వసూలు చేయాలని కోరారు. రికార్డులను కాపాడాలి.విచారణ పూర్తయ్యే వరకు పంచాయతీకి సంబంధించిన ఎం.బి.లు, బిల్లులు, వోచర్లు, నగదు పుస్తకాలు, బ్యాంకు రికార్డులు, భవన అనుమతి రిజిస్టర్లు తదితర కీలక పత్రాలను భద్రపరచి, వాటిలో ఎలాంటి మార్పులు, చేర్పులు లేదా తొలగింపులు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరరు. ప్రకాష్ పేర్కొన్నారు. ఫిర్యాదుపై అధికారులు తక్షణమే స్పందించి ప్రత్యేక ఆడిట్ బృందంతో సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆస్ట్రేలియాలో క్రిటికల్ మినరల్స్ రంగంలోకి సింగరేణికి ఆహ్వానం

◆ సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతితో మోనాష్ యూనివర్సిటీ బృందం భేటీ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
కీలక ఖనిజాలు పుష్కలంగా ఉన్న ఆస్ట్రేలియా దేశంలో కలిసి పనిచేయడానికి ముందుకురావాలని ఆ దేశ ప్రముఖ పరిశోధన సంస్థ మోనాష్ యూనివర్సిటీ సింగరేణికి ఆహ్వానం పలికింది. మోనాష్ యూనివర్సిటీ ప్రతినిధి బృందం సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాశ్ జ్యోతి తో సమావేశమై ఆస్ట్రేలియా దేశంలో క్రిటికల్ మినరల్స్ రంగంలో గల అవకాశాలను వివరించింది. తమ దేశం అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యాన్ని క్రిటికల్ మినరల్స్ రంగంలో కోరుకుంటోందని, మైనింగ్ రంగంలో విశేష అనుభవం కలిగిన సింగరేణి సంస్థను కూడా పరస్పర లాభదాయ భాగస్వామ్యం కోసం ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా నేడు క్రిటికల్ మినరల్స్‌కు డిమాండ్ ఉందని, ఈ రంగంలో తాము ఆధునిక సాంకేతిక, పర్యావరణ హిత మైనింగ్, లాభదాయక వ్యూహాత్మక వ్యాపార చర్యలపై తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించ డానికి సంసిద్ధంగా ఉన్నామని వివరించారు. పరిశోధన, విద్య, పరిశ్రమలతో భాగస్వామ్యం, పరిశోధన ఫలితాలను వాణిజ్యపరమైన సాంకేతిక పరిష్కారాలుగా మార్చడంలో మోనాష్ యూనివర్సిటీకి ఉన్న అనుభవాన్ని ఆ బృందం వివరించింది. అంతర్జాతీయ స్థాయిలో పరిశ్రమలు, పరిశోధనా సంస్థలతో కలిసి వివిధ రంగాల్లో పనిచేస్తున్నట్లు తెలిపింది.



ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం క్రిటికల్ మినరల్స్‌కు పెరుగుతున్న ప్రాధాన్యం, వాటి అన్వేషణ, వెలికితీత, ప్రాసెసింగ్, రిఫైనింగ్‌తో పాటు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి ఉన్న అవకాశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ముడి ఖనిజాలకే పరిమితం కాకుండా డౌన్‌స్ట్రీమ్ ప్రాసెసింగ్, రిఫైనింగ్ ద్వారా అదనపు విలువను సృష్టించే అవకాశాలను మోనాష్ బృందం వివరించింది. మైనింగ్ రంగంలో సుస్థిరత, పర్యావరణ హిత విధానాలు, మైన్ క్లోజర్ ప్లానింగ్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం కలిగిన మానవ వనరుల అభివృద్ధి వంటి అంశాల్లో తమ సేవలను వినియోగించు కోవాలన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశంచడానికి చేస్తున్న కృషిని సింగరేణి అధికారులు మోనాష్ యూనివర్సిటీ ప్రతినిధులకు వివరించారు. ఇటీవలే కర్ణాటకలో బంగారం-రాగి గనుల అన్వేషణను ప్రారంభించామని వివరించారు. క్రిటికల్ మినర్సల్ రంగంలో పరస్పర లాభదాయకమైన భాగస్వామ్యం కోసం అంతర్జాతీయంగా ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి తెలిపారు. మోనాష్ యూనివర్సిటీ-సింగరేణి మధ్య పరిశోధన, ఆధునిక సాంకేతికత, క్రిటికల్ మినరల్స్, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాల్లో భవిష్యత్ సహకార అవకాశాలను పరిశీలిస్తామన్నారు. త్వరలో సింగరేణి ఉన్నతస్థాయి అధికార బృందాన్ని ఆస్ట్రేలియాలో అవకాశాల పరిశీలనకు పంపిస్తామన్నారు. సమావేశంలో సింగరేణి భవన్ నుంచి డైరెక్టర్ (పర్సనల్ , ఫైనాన్స్) గౌతమ్ పొట్రు, జీఎం(కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, కొత్తగూడెం కార్పోరేట్ ఆఫీస్ నుంచి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్(పిపి) కె.వెంకటేశ్వర్లు, జీఎం(బీడీ) రాందాస్, జీఎం (ఎక్స్ ప్లోరేషన్) పంకజ్ కులశ్రేష్ట, మోనాష్ యూనివర్సిటీ ప్రొఫెసర్ యానిస్ వెంటికోస్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.50 లక్షలతో కంపోస్టింగ్ షెడ్ నిర్మాణానికి శ్రీకారం



◆ మున్సిపల్ పారిశ్యుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ

◆ కౌన్సిల్ సాధారణ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు

**పెద్దపల్లి,ఆగస్టు 31(జనంసాక్షి) :**
పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం రూ. 50 లక్షల నిధులతో పెద్దపల్లి మండలం రాఘవాపూర్ వద్ద నూతనంగా నిర్మించబోయే కంపోస్టింగ్ షెడ్ కు శంకుస్థాపన చేసి అనంతరం మున్సిపల్ పారిశ్యుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసి వన మహోత్సవంలో బాగంగా మొక్కలను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఆ తర్వాత పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణరావు ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులకు మరియు పట్టణ కౌన్సిలర్లకు పెద్దపల్లి పట్టణ అభివృద్ధి పట్ల పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.పెద్దపల్లి పట్టణానికి సంబందించి రాఘవపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ వద్ద స్టేట్ ఫైనాన్స్ కమిషన్ (ఎస్ ఎఫ్ సి) నిధుల ద్వారా రూ.50 లక్షలతో డి.ఆర్.సి.సి- కంపోస్టింగ్ షెడ్ నిర్మాణం కోసం టెండర్లు పూర్తి చేసుకొని ఈ రోజున నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగింది అని అలాగే రాబోయే ఆరు మాసాల్లో అట్టి నిర్మాణాన్ని ప్రారంభించుకునేలా మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించి పేదల సొంతింటి కళను నెరవేర్చడానికి రాష్ట ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని ఆ పథకంలో బాగంగా పెద్దపల్లి పట్టణంలో నిర్మాణం పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో రెండో విడుత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే అర్హులైన ఆర్పీలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.పెద్దపల్లి పట్టణంలో ఇప్పటి వరకే చాలా అభివృద్ధి పనులను పూర్తి చేసుకున్నామని పట్టణ ప్రజల సహకారంతో జెండా చౌరస్తా నుండి మసీద్ చౌరస్తా వరకు రోడ్డు



వెడల్పు పనులు చేయడం జరుగుతుందని దసరా వరకు రోడ్డు పనులు పూర్తి చేస్తామని అభివృద్ధి కోసం ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆకుల వెంకటేష్,పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్,నూగిళ్ల మల్లయ్య,వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు,సంబంధిత అధికారులు,మున్సిపల్ సిబ్బంది,ఆర్పీలు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి,ఆగస్టు 31(జనంసాక్షి) :**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ బి శ్రీరాముల తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఎలిగేడు మండలం కేంద్రానికి చెందిన రాజవ్వ తన ఇద్దరు కుమారులు తనను పోషించడం లేదని తన సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారిక రాస్తూ సీనియర్ సిటిజన్స్ చట్టం ప్రకారం దరఖాస్తు ఫార్వర్డ్ చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన బి రజిత తను ఒకేషనల్ ఏఎన్ఎం పూర్తి చేశానని తనకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టు ఔట్ సోర్సింగ్ ద్వారా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సొసైటీకి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జాంపేట గ్రామానికి చెందిన పుల్లూరు పద్మ తనకు వచ్చే ఒంటరి మహిళల పెన్షన్ నిలిపివేశారని తనకు ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డిఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మంథని మండలం



పుట్టపాక గ్రామానికి చెందిన జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా తనకు చెందిన 46 గంటల భూమి పోతుందని, కానీ 47 గుంటలు పోతున్నట్లు రికార్డులలో తప్పుగా నమోదు చేశారని , దీనిని సవరించి తన గుంట భూమి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

## కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమిషనర్

అధికారులను ఆదేశించారు. నమోదైన సైబర్ నేరాల వివరాలను తెలుసుకుంటూ, నేరాల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలను సెక్టార్లు, సబ్-సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామ/ప్రాంత పోలీస్ అధికారులను కేటాయించి, ప్రజలకు పోలీసుల అందుబాటు మరింత పెంచాలని ఆదేశించారు. అలాగే రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన తాజా సమాచారాన్ని రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పై తక్షణమే స్పందిస్తూ, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా వ్యవహరించాలని కమిషనర్ సిబ్బందికి సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలో కరీంనగర్ త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ తిరుమల్ గౌడ్, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో సాధించాలి

## కలెక్టర్ కోయ శ్రీహర్ష

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి పరిశీలించారు.ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో ప్రత్యేకంగా ముచ్చటించి, శిక్షణ విధానం,బోధన,వసతి, భోజనం తదితర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రతి అభ్యర్థి జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దానిని సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో నిరంతరం శ్రమించాలని సూచించారు. జిల్లా యంత్రాంగం కల్పిస్తున్న ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని అభ్యర్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.శిక్షణ కాలంలో ప్రతి రోజును విలువైనదిగా భావించి, ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. చదువుతో పాటు శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవాలని, పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేలా నిరంతరం సాధన చేయాలని తెలిపారు.“శిక్షణ పొందుతున్న ప్రతి ఒక్కరూ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో కష్టపడి చదవాలి. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో లక్ష్యాన్ని చేరుకోవాలి. ప్రతి అభ్యర్థి ఉద్యోగం సాధించేలా కృషి చేయాలి”లి అని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉచిత వసతి, ఉచిత భోజన సదుపాయాలతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యమైన శిక్షణ అందిస్తున్నారు.జూలై 27, 2026న ప్రారంభమైన ఈ శిక్షణ కార్యక్రమం మొత్తం 100 రోజుల పాటు కొనసాగనుంది. యూనిఫాం సర్వీసెస్ ఉద్యోగాల ప్రిలిమినరీ పరీక్షలకు అభ్యర్థులను సమర్థవంతంగా సన్నద్ధం చేయడమే శిక్షణ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రస్తుతం 100 మంది బాలికలు, 150 మంది బాలురు కలిపి మొత్తం 250 మంది అభ్యర్థులు శిక్షణ పొందుతున్నారని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎక్స్ సర్వీస్‌మెన్ ఎల్. మహిపాల్ రెడ్డి, శౌర్య డిఫెన్స్ అకాడమీ అధ్యాపకులు, కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# 31 మంది సర్వేయర్ల లైసెన్సులు రద్దు అన్యాయం

- బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష



**పెద్దపల్లి,ఆగస్టు 31(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లాలో 31 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల లైసెన్సులను రద్దు చేయడాన్ని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఎక్కడా లేని విధంగా పెద్దపల్లి జిల్లాలోనే అత్యధిక సంఖ్యలో సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయడం అన్యాయమని ఆరోపించారు.లైసెన్సుల రద్దుతో ఉపాధి కోల్పోయిన సర్వేయర్లకు ఆమె సంఘీభావం ప్రకటించారు.ప్రభుత్వ నిర్ణయంపై తెలంగాణ లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రద్దు చేసిన లైసెన్సుల విషయంలో ప్రభుత్వం పునరాలోచించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లైసెన్సెడ్ సర్వేయర్ల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రాజు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరవింద్,రాష్ట్ర సలహాదారు గోవర్ధన్, జిల్లా నాయకులు తిరుపతి,సురేష్,గోపి, అభిలాష్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## పట్టణ అభివృద్ధికి భారీ నిధులు.

## రూ.1.71 కోట్ల పనులకు కౌన్సిల్ ఆమోదం

**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 31 (జనంసాక్షి)**

సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి భారీ నిధులు కేటాయించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో 25 అంశాలకు ఆమోదం లభించింది. మొత్తం రూ.1.71 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు పరిపాలనా పరమైన అనుమతులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా నిమజ్జన ఏర్పాట్లకు రూ.29 లక్షలు, వివిధ వార్డుల్లో డ్రైనేజీలు, కల్వర్టులు, బతుకమ్మ పాండ్ల నిర్మాణానికి రూ.59 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. అలాగే స్ట్రీట్ లైట్లకు రూ.10 లక్షలు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు రూ.21 లక్షలు మంజూరు చేశారు. మున్సిపల్ కార్యాలయ భవనం రెనోవేషన్‌కు రూ.42 లక్షలు, వైకుంఠ ధామాల్లో బర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ల మరమ్మతులు, ఇతర పనులకు రూ.10 లక్షలు కేటాయించారు. సమావేశంలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, డ్రగ్స్ నివారణకు కౌన్సిలర్లు ప్రతిజ్ఞ చేశారు.

ఐదేళ్లుగా పెండింగ్‌లో పశు బీమా క్లైమ్!..

## రుణం వసూలు చేసినా.. బీమా సొమ్ము చెల్లించలేదని బాధితుడి ఆవేదన..



**గంభీరావుపేట, ఆగస్టు 31, జనంసాక్షి:**

నర్మాల గ్రామానికి చెందిన బొంగు నీలిమ భర్త మల్లేశం పశు బీమా క్లైమ్ పరిష్కారం కోసం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. 2018లో శ్రీనిధి ద్వారా రూ.54,900 రుణం తీసుకున్నట్లు తెలిపారు. పశు బీమా కోసం రూ.3,375, సభ్యురాలి బీమాకు రూ.1,525 చెల్లించినట్లు పేర్కొన్నారు. 2021 సెప్టెంబర్ 25న బీమా చేసిన పశువు మృతి చెందిందని తెలిపారు. క్లైమ్‌కు అవసరమైన పత్రాలు, ఫొటోలు, చెవి ట్యాగ్ వివరాలను అధికారులకు అందజేసినట్లు చెప్పారు. అయినా ఐదేళ్లుగా క్లైమ్ పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పశువు గుర్తింపుపై అభ్యంతరాలు చెబుతూ అధికారులు కాలయాపన చేశారని ఆరోపించారు. చివరకు క్లైమ్ పరిష్కరిస్తామని చెప్పి రుణం మొత్తం వసూలు చేశారని తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి పెండింగ్ క్లైమ్‌ను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు.

## గీత కార్మిక పించన్ అర్హత లేదని ధృవీకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు

ఎడపల్లి, ఆగస్టు 31 ( జనంసాక్షి ) :



కల్లు గీత కార్మికుల పించనుకు అర్హత లేదని ధ్రువీకరించిన వారి పైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎడపల్లి మాజీ వార్డ్ మెంబర్ కు పురం శేఖర్ సోమవారం జరిగిన ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ఎడపల్లి గ్రామానికి చెందిన కురిమిండ్ల మల్లాగౌడ్ అనే వ్యక్తికి ప్రభుత్వం కేటాయించిన గౌడ కుల వృత్తి గీత లైసెన్స్ పై తప్పుడు పత్రాలతో పెన్షన్ ఐడి ఎన్జెడ్వైఏఆర్03503 ద్వారా పెన్షన్ పొందుతున్నారని ఫిర్యాదు మేరకు ఎంపీడీవో అధికారులు విచారణ చేపట్టి విచారణలో పింఛన్ కు అర్హత లేదని ధ్రువీకరించి, ఇవ్వడం జరిగిందన్నారు. అయితే కురిమిండ్ల మల్లాగౌడ్ ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసినందుకుగాను తనకు అర్హత లేదని తెలిసినా కూడా అధికారులకు సమాచారం ఇవ్వకుండా సిస్టం లోపాలను ఆసరా చేసుకొని నేటి వరకు పెన్షన్ పొందడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అయితే సదరు వ్యక్తి ఇప్పటివరకు ప్రభుత్వం నుండి పొందిన మొత్తం పింఛన్ సొమ్మును మొత్తమును లెక్క కట్టి రికవరీ చేసి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని, ప్రభుత్వ నిధులను మోసపూరితంగా పొందిన వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మాజీ వార్డ్ మెంబర్ పురం శేఖర్ డిమాండ్ చేశారు. మరీ విచిత్రం ఏమిటంటే ఎంపీడీవో కార్యాలయంలో సదరు వ్యక్తికి చెందిన పెన్షన్ డిలీట్ అయినప్పటికీ సదర్ వ్యక్తి దర్జాగా గత రెండు నెలల నుండి పెన్షన్ పొందడం వెనుక మతలబు ఏమిటో ఎవరికి అర్థం కావడం లేదు.



## సహకార సంఘం ఆర్థిక వ్యవహారాలపై విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

**బోధన్, ఆగస్టు 31 ( జనంసాక్షి ) :**

సాలూర మండల కేంద్రంలోని సహకార సంఘ ఆర్థిక వ్యవహారాలపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. రైతుల రుణాల మంజూరు, చెల్లింపుల వివరాలతో పాటు బంగారు రుణాలకు సంబంధించిన అంశాలపై విచారణ జరపాలని వినతి పత్రంలో కోరారు. విండో ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ఆహార పంటల వివరాలు, వాటికి సంబంధించిన కమిషన్, గోదాముల నిర్మాణాలు, సహకార సంఘ నిధుల వినియోగంపై కూడా సమగ్రంగా పరిశీలించాలని రైతులు అధికారులను కోరారు. గతంలో సాలూరలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేసిన రైతులను కొందరు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సహకార సంఘానికి సంబంధించిన ఆర్థిక వ్యవహారాలపై పారదర్శకంగా విచారణ నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. రైతులు లేవనెత్తిన అంశాలపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత 15 సంవత్సరాల నుండి సంఘంలో జరిగిన అన్ని లావాదేవీలపై ఆడిట్ నిర్వహించాలని ఈ సందర్భంగా వారు కోరారు.



## చేపల వేటకు వెళ్లి వలస కూలి మృతి

**మంథని, ఆగస్టు 31, (జనంసాక్షి):**

చేపల వేటకు వెళ్లి చెరువులో మునిగి ఝార్ఖండ్ రాష్ట్రం ఫలామౌ జిల్లా చీలిభర్వాపి గ్రామానికి చెందిన చోటు భయ్యాన్ (26) వలస కూలి మృతి చెందిన సంఘటన మంథనిలో వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మంథని మండలంలోని అడవి సోమన్ పల్లి వద్ద ఇంటి గ్రేడెడ్ హాస్టల్ సిద్ధార్థ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతుంది. ఈ నిర్మాణానికి ఝార్ఖండ్ కు చెందిన కూలీలచే నిర్మాణం చేస్తున్నారు. అయితే ఈ రోజు ఉదయం పక్కనే అడవిలోని చెరువు వద్దకు చేపల కొరకు ఐదుగురు కలిసి వేటకు వెళ్లారు. చేపలు పడుతున్న సమయంలో ఇద్దరు చెరువులో మునగడంతో ఒకరు లోతుగా ఉందని వెనక్కి రావడం తో మరో వ్యక్తి చోటు భయ్యాన్ చెరువులో మునిగాడు. దీంతో అతని ఆచూకీ తెలియకపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మంథని ఫైర్ ఆఫీసర్ శివ శంకర్, మంథని ఎస్ఎస్ఐ మల్లయ్య గౌడ్ లు బృందంతో గాలింపు చర్యలు చేపట్టారు. పాతగారిగా తో మృత దేహాన్ని బయటకు తీశారు. దీంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. కాంట్రాక్టర్ తో పాటు సిద్ధార్థ కన్స్ట్రక్షన్పై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.



## మటన్ షాపులపై నిర్వాహకులపై ప్రజావాణిలో ఫిర్యాదు

**మల్యాల ఆగస్టు 31 (జనంసాక్షి)**

మటన్ షాపు నిర్వాహకులు రోడ్డు పక్కన, డ్రైనేజీ ల పక్కన దుమ్ము ధూళి, అశుభ్రత, ఈగలు, దోమలు దుర్వాసనతో కూడిన ప్రాంతంలో షాపులను నిర్వహిస్తూ మటన్ అమ్ముతున్నారని సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. మటన్ నిర్వాహకులకు వెటర్నరీ అధికారుల నాణ్యత ముద్ర వేసిన మాంసం అమ్మే విధంగా, లైసెన్సులు మరియు తూనికల కొలతల లైసెన్సులు ప్రజారోగ్య భద్రత నియమావళిని అనుసరించి షాపులు నిర్వహించుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా నోడల్ అధికారిని కోరారు.

## ప్రమాదవశాత్తు పొలంలో పడి రైతు మృతి

**గంగాధర ఆగస్టు 31(జనంసాక్షి):**

ప్రమాదవశాత్తు కాలు జారి ఒడ్డు పై నుంచి పొలంలో పడి రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని కాచిరెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది గంగాధర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సరిపెల్లి నర్సయ్య (58) అనే రైతు సోమవారం మధ్యాహ్నం ఇంటి నుంచి పొలం వద్దకు వెళ్లి ఒడ్డు మీద నడుస్తుండగా కాలు జారి పొలంలో పడగా తల పొలం బురదలో కూరుకుని శ్వాస ఆడక మృతి చెందగా స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## కొత్తపల్లిలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశంకు ఘన స్వాగతం.. సన్మానం

కొత్తపల్లి ఆగస్టు 31 (జనంసాక్షి)

బీజేపీ రాష్ట్ర పార్టీ సమావేశం నిమిత్తం సోమవారం రోజున హైదరాబాద్‌కు బయలుదేరిన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశంకు కొత్తపల్లి మండల బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్టమొదటిసారిగా కొత్తపల్లి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బూత్ అధ్యక్షులు, పోలింగ్ బూత్ బాధ్యులు, కార్యకర్తలతో సమావేశమైన జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం .. పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతంపై చర్చించి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలోబీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంఘ నరేష్ ,బీజేపీ తిమ్మాపూర్ మండల మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, జిల్లా నాయకులు గుంజేటి శివకుమార్ ,బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్ ,కొత్తపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు మార్క శ్రీనివాస్ బీఎల్-2 బాధ్యులు గడ్డం లక్ష్మణ్, మార్క శ్రీకాంత్, జెల్ల విజయ్, నోముల మల్లేష్, దుంబాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ సర్కార్ 1000 రోజుల పాలనలో ఉద్దరించిందేమీ లేదు

- కాంగ్రెస్ ది ప్రజాపాలన కాదు.. ప్రజా వ్యతిరేక పాలన
- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కళ్యాణ్ చంద్ర

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 31 (జనంసాక్షి) :**
కాంగ్రెస్ ప్రభుత్వం గత 1000 రోజుల్లో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చేసిందేమీ లేదని, ఆరు గ్యారెంటీలు, 420 హామీలు నీటి మూటలు అయ్యాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కళ్యాణ్ చంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ 'ప్రజా పాలన' పేరుతో పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలు కొనసాగిస్తుందని ఆయన మండిపడ్డారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు వాగ్దానాలు చేసిందని, ముఖ్యంగా ఆరు గ్యారెంటీలు, 420 హామీలు పూర్తిగా నీటి మూటలయ్యాయని విమర్శించారు. ఆ హామీలను అరకొరగా అమలు చేసి నేడు పూర్తిగా గాలికొదిలేశారని మండిపడ్డారు. ప్రస్తుతం కొత్తగా రాష్ట్రంలో 22 - ఏ చట్టాన్ని తీసుకువచ్చి, భూ యజమానులను ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నానికి కాంగ్రెస్ శ్రీకారం చుట్టిందని ఫైర్ అయ్యారు. ముఖ్యంగా సొంత భూమి హక్కుదారులను ఇబ్బంది పెట్టేలా వారి భూములను నిషేధిత 22-ఏ జాబితాలో చేర్చడం ద్వారా ప్రభుత్వం రైతులను, సామాన్య ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం దారుణమన్నారు.



నిరుద్యోగ భృతి నీ గాలికి వదిలేసి, యువ డిక్లరేషన్ అటకెక్కించి, విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రధానంగా విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయకుండా ప్రభుత్వం వారి భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని, దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల్లోనూ తీవ్ర అసంతృప్తి ఉందని ఆయన ఘాటైన వ్యాఖ్యలు చేశారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు ఇలా ఏ వర్గాన్ని చూసినా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. రుణమాఫీ, భృతి వంటి హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని తెలిపారు. కాంగ్రెస్ పాలన పూర్తిగా స్వార్థ ప్రయోజనాలే లక్ష్యంగా, అధికారమే పరమావధిగా కొనసాగుతుందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం పక్కన పెట్టి, కేవలం ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలకే ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. ఇది ప్రజా పాలన కాదు, పక్కా ప్రజా వ్యతిరేక పాలన అని ఘాటుగా విమర్శించారు..రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలను, వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని, ప్రజల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేసి, గత బిఆర్ఎస్ మాదిరే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు.



## రామగిరి మండల పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక

**రామగిరి, ఆగస్టు 31, ( జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పద్మశాలి సంఘం మండల కమిటీ ఎన్నిక ఆదివారం సాయంత్రం రాణి రుద్రమదేవి స్టేడియం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బండారి సదానందం, ఉపాధ్యక్షులుగా చిలువేరు స్వామి, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు వైకుంఠం ఎన్నికయ్యారు. అనంతరం గౌరవ అధ్యక్షులుగా ఏల్లే రామ్మూర్తి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ పద్మశాలి సమాజ అభ్యున్నతికి, సంఘ సభ్యుల సంక్షేమానికి, ఐక్యతకు కృషి చేస్తామని తెలిపారు. మండలంలోని పద్మశాలి కుటుంబాలను సమన్వయం చేసుకుంటూ సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య, రామగిరి మండల మాజీ అధ్యక్షులు కుంట శ్యామ్, మాజీ ప్రధాన కార్యదర్శి మాటేటి శ్రీనివాస్, రత్నపూర్ అధ్యక్షులు కట్టెకోల సంపత్, నాయకులు రాజ సమ్మయ్య, దొంతుల రవి, బైరి శంకర్, కుంట చక్రి, తడకల శ్రీను, కుంట కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణలో మాలలకు అన్యాయం సరికాదు..

**రోస్టర్ పాయింట్లను న్యాయబద్ధంగా సవరించాలని సచివాలయం ముట్టడి..**

**గంభీరావుపేట, ఆగస్టు 31, జనంసాక్షి:**
ఎస్సీ వర్గీకరణ అమలులో మాల సామాజిక వర్గానికి విద్యా, ఉద్యోగ అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలని డిమాండ్ చేస్తూ మాల కుల నాయకులు సోమవారం హైదరాబాద్లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడించారు. జనాభా ప్రాతిపదికన మాలలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, రోస్టర్ పాయింట్లను న్యాయబద్ధంగా సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మాల నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని గోల్కొండ పోలీస్ స్టేషన్కు తరలించారు. ప్రజాస్వామ్యబద్ధంగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్న నాయకులను అరెస్టు చేయడం అన్యాయమని వారు అన్నారు. మాలలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో న్యాయం జరిగే వరకు, రోస్టర్ పాయింట్లలో జరిగిన అన్యాయాన్ని సవరించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గంభీరావుపేట మండలానికి చెందిన రెడ్డి మల్ల రాజనర్సు, బండ రమేష్, దోశాల ఉపేంద్ర, నర్మల మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు, సుదర్శన్, మల్లారెడ్డిపేట నవీన్, దేవరాజు, సాగర్, అంజి, నరేష్, విష్ రాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

**సెప్టెంబర్ 1 నుంచి 8 వరకు జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు**

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 31, ( జనంసాక్షి)**
కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ సెప్టెంబర్ 1 నుంచి 8వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వివిధ నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు తెలిపారు.
రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, వృద్ధులు, వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. సెప్టెంబర్ 1న ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్షీట్, 2న ఆరు గ్యారంటీలపై నిరసనలు, 3న రైతులు, వ్యవసాయం, సాగునీరు, భూ సమస్యలపై కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 4న మహిళలు, వృద్ధులు, వికలాంగుల సంక్షేమంపై, 5న విద్యార్థులు, యువత, ఫీజు రీయింబర్స్మెంట్పై, 6న నియోజకవర్గాల వారీగా ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. 7న కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో చర్చలు, 8న జిల్లా కేంద్రంలో ప్రెస్మీట్ నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని రామకృష్ణారావు పిలుపునిచ్చారు.

## బ్యూటీషియన్ సర్టిఫికెట్ కోర్సు అడ్మిషన్ల గడువు పొడిగింపు

**కా?ంనగర్ టౌన్, ఆగస్టు31, జనం సాక్షి**
కరీంనగర్లోని ఎస్ఆర్ఆర్ అటానమస్ కళాశాలలో నిర్వహిస్తున్న బేసిక్ బ్యూటీషియన్ సర్టిఫికెట్ కోర్సు అడ్మిషన్ల గడువును సెప్టెంబర్ 10 వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట్ల రామకృష్ణ తెలిపారు. కళాశాల విద్యార్థులతో పాటు మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తరగతులు సెప్టెంబర్ 11 నుంచి ప్రారంభమవుతాయని, కోర్సు ఫీజు రూ. 2,000గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కోర్సు మహిళలకు ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందని పేర్కొన్నారు. వివరాలకు కోర్సు కోఆర్డినేటర్, జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కిరణ్మయిని సంప్రదించాలని సూచించారు.

## మంథనిలో టీ షాపుల బంద్

**- నిత్యవసర ధరల పెంపుపై నిరసన**

**మంథని, ఆగస్టు 31, (జనంసాక్షి):**
చక్కెర ధరతో పాటు నిత్యవసర సరుకుల ధరలు అమాంతం పెరగడాన్ని నిరసిస్తూ సోమవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని అన్ని టీ షాపులు స్వచ్ఛందంగా మూసివేయడం జరిగింది. పాల ధర, చక్కెర, టీ పొడి ధరలు భారీగా పెరగడంతో టీ షాపుల నిర్వహణ భారంగా మారిందని చాయ్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ధరల పెంపును వెంటనే నియంత్రించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ బంద్ కు పిలుపునిచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ బంద్ లో మంథని పట్టణంలోని ప్రముఖ టీ షాపులు సిటీ టీ ప్యాలెస్, చిరు టీ స్టాల్, లక్కీ టీ స్టాల్, ఉడిపి హోటల్ టీ స్టాల్, మొగిలి టీ స్టాల్ పలు షాపుల యజమానులందరూ పాల్గొన్నారు.






## వీణవంక ప్రజావాణిలో కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం పై ఫిర్యాదు చేసిన సిపిఎం నాయకులు

**వీణవంక ఆగస్టు 31 (జనం సాక్షి)**
వీణవంక? మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో చెక్ డ్యామ్ కరకట్ట సరిగా నిర్మించకపోవడం వల్ల కురిసిన వర్షాల వరదలకు కొట్టుకుపోయిన సుమారు10 ఎకరాల రైతు భూములను కాంట్రాక్టర్,అధికారులు వెంటనే చదును చేసి,బాధితులకు నష్టపరిహారం అందించాలని ఈ మేరకు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సంపత్,మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్,బాధిత రైతులతో కలిసి ప్రజావాణిలో మండల స్పెషల్ ఆఫీసర్ సల్మాన్ రాజ్ కు వినతిపత్రం అంద చేశారు. 2021లో నిర్మించిన చెక్ డ్యామ్ కరకట్ట తెగిపోవడంతో రైతుల భూములు సాగుకు పనికిరాకుండా పోయాయని,గతంలో అధికారులు, కాంట్రాక్టర్,హామీ ఇచ్చినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని సిపిఎం,నాయకులు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే భూములను పునరుద్ధరించి నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. వీరి వెంట రైతులు సంగ మల్లేష్,మండల గట్టయ్య,మండల చంద్రమౌళి,మండల కొమురయ్య, మండల రాజయ్య,వంతడుపుల సంపత్,మండల నాగరాజు, రాజలింగం, తోపాటు గ్రామస్తులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో వృద్ధుడికి తీవ్ర గాయలు

**కథలాపూర్ ఆగస్టు 31 (జనంసాక్షి)**



కథలపూర్ మండల కేంద్రానికి చెందిన తోగరి గంగారాం, తండ్రి గంగారాం, వయస్సు 75 సంవత్సరాలు, అనునతడు రెండు కాళ్ళు నడవలేని పరిస్థితి కల్గి ఉన్న వికలాంగుడు, ఎవరు లేని అనాథ. ప్రతి రోజు బస్టాండ్ కు పాకుతూ వచ్చి చుట్టుపక్కల అడుక్కుంటూ ఇంటికి వెళ్లేవాడు. అదేక్రమంలో ఈ రోజు ఇంటికి వెళు ్తండగా రోడ్డు దాటుతున్న సమయంలో ్టూ 21 ు 5152 నంబర్ గల ఆర్టీసీ బస్సు డ్రైవర్ అందె శ్రీకాంత్, అజాగ్రత్తగా మరియు నిర్లక్ష్యంగా బస్సు నడిపి, గంగారాంను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో గంగారాం రెండు కాళ్లకు తీవ్ర రక్తగాయాలయ్యాయని కథలపూర్ గ్రామపంచాయతీ కారాబార్ బండి సత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు డ్రైవర్పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలపూర్ ఎస్ఐ రవికిరణ్ తెలిపారు.

# విద్య ఒక్కటే అసమానతలను రూపుమాపే అస్త్రం

- స్వేరోస్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్
- నాయకత్వ లక్షణాలతోనే సమాజంలో గుణాత్మక మార్పు దాసరి ఉష



**పెద్దపల్లి,ఆగస్టు 31(జనంసాక్షి) :**
సమాజంలో అసమానతలు తొలగిపోయి నిజమైన సామాజిక స్వాతంత్ర్యం సిద్ధించాలంటే నాణ్యమైన విద్య ఒక్కటే మార్గమని స్వేరోస్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలో నిర్వహించిన స్వేరోస్ జ్ఞాన సమ్మేళన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా, పెద్దపల్లి జిల్లా నాయకురాలు దాసరి ఉష ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ముందుగా మధురానగర్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అక్కడి నుండి ర్యాలీగా వచ్చి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ సభనుద్దేశించి మాట్లాడుతూ,తరతరాలుగా కొనసాగుతున్న ఆర్థిక,సామాజిక అంతరాలు కేవలం విలువలతో కూడిన విద్య ద్వారానే తొలగిపోతాయని ఉద్ఘాటించారు.బహుజన, పేద వర్గాల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ, వ్యవస్థాపక రంగాల్లో కీలక నిర్ణయాత్మక స్థానాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.యువత కేవలం అక్షరాస్యతతో సరిపెట్టుకోకుండా, చుట్టూ జరుగుతున్న పరిణామాలు మరియు హక్కులపై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు.యువత వ్యూహాత్మకంగా అడుగులు వేసి నిర్దిష్ట లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన నాయకురాలు దాసరి ఉష మాట్లాడుతూ, నేటి యువత సాధారణ చదువులు,ఉద్యోగాలకే పరిమితం కాకుండా విస్తృతమైన సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం ద్వారానే సమాజంలో గుణాత్మక మార్పు సాధ్యపడుతుందని అభిప్రాయపడ్డారు.కుల,మత,ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ స్వేరో భావజాలంతో ముందుకు సాగి,ఎవరి కాళ్లపై వారు నిలబడేలా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి విద్యార్థి సంఘాల ప్రముఖులు,యువతీ యువకులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు



## మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నేతలు

సుల్తానాబాద్,ఆగస్టు 31(జనంసాక్షి) :
మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో బిజెపి జిల్లా నాయకులు చిట్టవేణి సదయ్య పనుగట్ల శేఖర్ మాస్టర్ తో కలిసి బిజెపి జాతీయ నాయకులు,మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి ని వారి నివాసంలో శాలువ కప్పి మర్యాద పూర్వకంగా కలిశారు.రానున్న మొదటి వారములో సుల్తానాబాద్ బిజెపి ఆధ్వర్యంలో బారి సంఖ్యలో నిర్వహించే బిజెపి కార్యకర్తల,ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమము విజయవంతం కోసం గుజ్జుల రామక్రిష్ణరెడ్డి దిశ దశ,నిర్దేశం చేసినట్లు నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమములో సుల్తానాబాద్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు,బిజెపి జిల్లా నాయకులు చిట్టవేణి సదయ్య,పనుగట్ల శేఖర్,మాస్టర్,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

**- ఎంపీడీవో దివ్యదర్శనరావు**



**సుల్తానాబాద్,ఆగస్టు 31 (జనంసాక్షి) :**
మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దివ్యదర్శనరావు తెలిపారు.సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా ఐదు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తులను ఆయా శాఖ అధికారులకు పంపించినట్లు వెంటనే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్ర కుమార్ తో పాటు ఏవో పైడితల్లి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## 22ఏ భూముల విషయంలో ఆధారాలతోనే నిర్ణయాలు తీసుకోవాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

- 22ఏ జాబితాలో చేర్చే ప్రతి భూమికి స్పష్టమైన ఆధారాలు ఉండాలి
- నిజమైన ప్రైవేట్ భూముల సమస్యలను 48 గంటల్లో పరిష్కరించాలి
- ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడొద్దు

**పెద్దపల్లి,ఆగస్టు 31(జనంసాక్షి) :**
22ఏ నిషేధిత భూములకు సంబంధించిన వ్యవహారాల్లో పూర్తి ఆధారాలు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి 22ఏ నిషేధిత భూముల జాబితాపై రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 22ఏ భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వస్తున్న ఫిర్యాదులు, భూముల రికార్డుల పరిశీలన, జాబితాలో చేర్చడం, తొలగింపు ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఏదైనా ప్రైవేట్ భూమి పొరపాటున 22ఏ నిషేధిత జాబితాలో నమోదైనట్లు నిర్ధారణ అయితే, సర్వే నంబర్ వారీగా డిలీటెడ్ లిస్ట్ రూపొందించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. 22ఏ జాబితాలో భూములను చేర్చే సమయంలో అనుసరించే విధానాన్నే తొలగింపు ప్రక్రియలోనూ పాటించాలని సూచించారు. తొలగించే ప్రతి సర్వే నంబర్‌కు నిర్దిష్ట కారణాలు, స్పష్టమైన రిమార్క్స్ తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 22ఏ సమస్యలను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. 22ఏ భూములకు సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు సమన్వయంతో పనిచేసి, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ గంగయ్య, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



పెద్దపల్లి,ఆగస్టు 31(జనంసాక్షి) : పెద్దపల్లి మండలం లోని కుర్మపల్లి గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిని పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మధుకర్ పట్టుకున్నారు.ఈ సందర్భంగా కూర్మపల్లి గ్రామంలో సోమవారం వాహనాలు తనికి చేస్తుండగా ఆటో ట్రాలీ నీ తనికి చేయగా అందులో 12 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉండటం తో వాటిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ హెచ్చరించారు.ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ లు ఏలీయా, ఆనంద్ ఉన్నారు.

### ఉద్యాన పంటలతో

## రైతు ఆదాయానికికొత్త బాట

**- సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి**

**- వరి సాగుకు ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంటల వైపు రైతులు దృష్టి సారించాలి**

**- జిల్లా ఉద్యానశాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్**

**పెద్దపల్లి,ఆగస్టు 31(జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లాలో రైతులు తక్కువ ఆదాయం వచ్చే సాంప్రదాయ పంటలైన వరి సాగుకే పరిమితం కాకుండా, ఉద్యాన పంటలైన ఆయిల్‌పామ్, పండ్ల తోటలు, కూరగాయలు,పూలు తదితర వాణిజ్య పంటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సూచించారు.రైతుల ఆదాయాన్ని పెంచే ఉద్దేశంతో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో వివిధ పథకాల ద్వారా పండ్లు, కూరగాయలు, పూలు, ఆయిల్‌పామ్ సాగుతో పాటు డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగునీటి పద్ధతులకు ప్రభుత్వం గణనీయమైన రాయితీలను అందిస్తోందని తెలిపారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నీటిఆదాయం పరిస్థితులకు అనుగుణంగా ఆయిల్‌పామ్, పండ్ల తోటలు వంటి దీర్ఘకాలిక వాణిజ్య పంటలు, కూరగాయలు మరియు పూల వంటి స్వల్పకాలిక ఆదాయ పంటలను సమన్వయంతో సాగు చేయాలని సూచించారు.సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి పెద్దపల్లి జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంచడంతో పాటు రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచడమే ఉద్యానశాఖ లక్ష్యమని జిల్లా ఉద్యానశాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న వివిధ రాయితీలు, పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందాలని కోరారు.పథకాల వివరాలు, అర్హతలు, సబ్సిడీలపై మరింత సమాచారం కోసం రైతులు తమ సమీపంలోని ఉద్యానశాఖ అధికారులను (హెచ్వోస్) సంప్రదించాలని లేదా ఐ డి ఓ సి పెద్దపల్లిలోని జిల్లా ఉద్యానశాఖ కార్యాలయాన్ని నేరుగా సంప్రదించాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి తెలిపారు.

## మున్సిపల్ సమావేశంలో 44 అంశాలపై ఏకగ్రీవ తీర్మానం

**- చెరువులు కుంటలను కాపాడాలి**

**- మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ**





**సుల్తానాబాద్, ఆగస్టు 31 (జనంసాక్షి) :** అన్యక్రాంతం అవుతున్న కుంటలను చెరువులను పరిరక్షించాలని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. సోమవారం మున్సిపల్ సాధారణ సమావేశం కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో 44 అంశాలపై చర్చించి కౌన్సిలర్లు అందరూ ఏకగ్రీవముగా తీర్మానాన్ని ఆమోదించారు.ఇందులో భాగంగా పట్టణ పరిధిలో మూడు (3) వర్షపు నీటి ఇంకుడు గుంతలను నిర్మించుటకు, రాబోవు వినాయక నిమర్జనంనకు తగు ఏర్పాట్లు చేయుటకు,ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా దోమలు ప్రభలకుండ వార్డులలో మలాథియాన్ ఫాగింగ్ చేయుటకు, మురుగునీటిపై టెమొపాస్ స్ప్రే చేతకు కొనుగోలు చేయుటకు,పట్టణ పరిధిలో త్రాగునీటి లీకేజీలను అరికట్టి,నీటి వృధాను నివారించడానికి.అవసరమైన నీటి సరఫరా సామగ్రిని కొనుగోలు చేయుటకు సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.పట్టణములో లో ఓల్టేజ్ సమస్యను నివారించుటకు ఏ ఈని కోరగా నూతనముగా 08 ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.పట్టణములో ఎలాంటి అంతరాయం లేకుండా కరెంటు సరఫరా చేయుటకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా సుల్తానాబాద్ పరిధిలో గల కుంటలు అన్యాక్రాంతం ఇరిగేషన్ రెవెన్యూ సిబ్బంది చే ఉమ్మడి సర్వే చేయించి హద్దులు నిర్ణయించుటకు గాను కౌన్సిల్ సభ్యులు ఇరిగేషన్ అధికారులకు తెలుపగ అట్టి ప్రక్రియ పూర్తి చేసి నివేదికలు సమర్పిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో చైర్మన్ బిరుదు రాధా కృష్ణ,వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్ప లత,మున్సిపల్ కమిషనర్ రమేష్,కౌన్సిలర్లు ఈర్ల స్వరూప,గాజుల రాజమల్లయ్య,కందునూరి సమత,బాకం సాయి కిరణ్,ఉట్ల వర ప్రదీప్ ,చింతల రాజు,తొర్రికొండ ప్రభాకర్,కల్వల శంకరమ్మ, సిద్ధ తిరుపతి,వేగోళం పద్మ,గాదాసు మంజుల,ఇరిగేషన్ ఏ,ఈ,అమృత్ మిషన్ భగీరత సిబ్బంది,వైద్య సిబ్బంది, అంగన్వాడీ,మున్సిపల్ మేనేజర్ అలీమొ ద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ (జనంసాక్షి):**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యం 1000 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రూరల్, అర్బన్ మండలంలో నూతనంగా ఎంపికైన మండల, గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం భారీగా అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తోందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 25 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు రూ.20,650 కోట్ల రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేశామని తెలిపారు. పేదలకు కొత్త రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి దశలో 3,500, రెండో దశలో 2,000 ఇళ్లను మంజూరు చేసి పేదలకు ఇళ్ల నిర్మాణం చేపడుతోందన్నారు. ప్రభుత్వంపై బీఆర్ఎస్, బీజేపీలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రతిపక్షాలకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉందని, అయితే అసత్య ప్రచారం చేసే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చే పిలుపులు, ప్రసంగాలను ప్రజలకు చేరేలా ప్రచారం చేయాలన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టేందుకు సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. గ్రామస్థాయిలో వచ్చే సమస్యలు, ప్రతిపక్షాల ప్రచారానికి సంబంధించి వాస్తవ సమాచారంతో సమాధానం ఇవ్వాలని, అవసరమైతే మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, తనను సంప్రదించి సరైన సమాచారాన్ని తీసుకొని ప్రజలకు వివరించాలని తెలిపారు. తెలంగాణలో చేపడుతున్న కులగణన వంటి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా ముందుకు సాగుతోందన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల, జిల్లా, గ్రామ కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం గతంలో పనిచేసిన నాయకులు, కార్యకర్తల సేవలను అభినందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించాలని సూచించారు. ప్రతి గ్రామ నాయకుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్ వేదికల్లో చురుకుగా ఉండాలని కోరారు.



# 14వ వార్డులో వైద్య శిబిరం

**సుల్తానాబాద్, ఆగస్టు 31(జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో డెంగ్యూ కేసులు నమోదు కావడంతో వార్డు కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ చొరవతో, హెల్త్ క్యాంప్ నిర్వహించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ విష జ్వరాలు రావడం వల్ల 14వ వార్డు ఆఫీసులో హెల్త్ క్యాంప్ నిర్వహించగా, ముఖ్యఅతిథిగా 14వ వార్డు కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ హాజరై సందర్శించారు. 14వ వార్డుకు సంబంధించిన ప్రజలు దాదాపు 100 మంది పాల్గొని వివిధ రకాల పరీక్షలు చేయించుకున్నారు. బీపీ చెక్ చేయడం అలాగే మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సమీరా వినోద, శారద, వసంత, పద్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అరెకటిక సంక్షేమ సంఘం భవనానికి భూమిపూజ



**వేములవాడ, (జనంసాక్షి):**
వేములవాడ పట్టణంలో నూతనంగా నిర్మించనున్న వేములవాడ మండల అరెకటిక సంక్షేమ సంఘం భవనానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించారు. సంఘం అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి అవసరమైన సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్లం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కౌన్సిలర్లు తోట రాజు, శేఖర్, శ్రీనివాస్, తుమ్ మధు, నాయకులు కూరగాయల కొమురయ్య, ప్రసాద్, బుట్టి రమేష్, కొలకని రాజు, మల్లేశం, విష్ణు, సిరిగిరి శ్రీకాంత్, గుమ్మడి రాజేష్ గౌడ్, దూలం భూమేష్‌తో పాటు సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో సమస్యలు పరిష్కారానికి చర్యలు



**రామడుగు (జనంసాక్షి):**
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజేశ్వరి ఆదివారంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరు ప్రజల నుంచి సమస్యలు వినతులు స్వీకరించారు ఈ సందర్భంగా ప్రజల తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా ఆయాశాఖల పరిధిలో సమస్యలను పరిశీలించి త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రాజేశ్వరి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతీ వినతిని పరిశీలించి సమస్యలు పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## 8, 9 తేదీల్లో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ ఎంపికలు

రామడుగు(జనంసాక్షి): 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి రామడుగు మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్స్ నిర్వహణపై మండల రిసోర్స్ సెంటర్ రామడుగులో మండల విద్యాధికారి రంగనాథ శర్మ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2026-27 విద్యా సంవత్సరానికి మండల స్థాయిలో ఎస్‌జీఎఫ్ సెలక్షన్స్‌ను సెప్టెంబర్ 8, 9 తేదీల్లో జడ్పీహెచ్ఎస్ వెలిచాలలో నిర్వహించాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 8, 2026న బాలికలకు అండర్ 14, అండర్ 17 విభాగాల్లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ క్రీడల్లో సెలక్షన్స్ నిర్వహించనున్నారు. అదేవిధంగా సెప్టెంబర్ 9, 2026న బాలురకు అండర్14, అండర్?17 విభాగాల్లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ క్రీడల్లో సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు సమావేశం నిర్ణయించింది. ఈ సెలక్షన్స్‌ను ప్రతిభ ఆధారంగా ఎంపిక పద్ధతిలో నిర్వహించనున్నారు. ప్రతి పాఠశాల నుంచి ఆయా క్రీడలకు ఒక్కో టీమ్‌కు ఐదుగురు విద్యార్థులను తప్పనిసరిగా తీసుకురావాలని సమావేశంలో నిర్ణయించారు. సెలక్షన్స్‌కు హాజరయ్యే విద్యార్థులు నిర్ణీత వయోపరిమితికి లోబడి ఉండటంతో పాటు, అవసరమైన ధ్రువపత్రాలతో హాజరు కావాలని సమావేశంలో సూచించారు. మండల విద్యాధికారి రంగనాథ శర్మ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసి, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి పోటీలకు ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేయడమే ఎస్‌జీఎఫ్ సెలక్షన్స్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సమావేశంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ దత్తాత్రేయ శర్మతో పాటు రామడుగు మండలంలోని అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## సింగరేణి అభివృద్ధిపై టీఆర్ఎస్ అసత్య ప్రచారం..

### - ప్రజల కోసం ఎమ్మెల్యే సమీక్ష చేస్తే తప్పేంది..

### - విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తయ్యేలా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందేలా రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సింగరేణి డైరెక్టర్(ఆపరేషన్స్) సూర్యనారాయణతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించడంతో తప్పులేదని కాంగ్రెస్ కార్పొరేటర్లు అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ గట్ల రమేష్ మాట్లాడారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో షాపింగ్ కాంప్లెక్స్, ఎస్‌టీపీ నిర్మాణాలు, జీఎం కాలనీలో రాజీవ్‌గాంధీ విగ్రహం మూలమలుపు వద్ద ప్రమాదాల నివారణ చర్యలు, సింగరేణి డీఎంఎఫ్‌టీ నిధులను రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించడం జరుగుతుందన్నారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయడం, ప్రజలకు నేరుగా ఉపయోగపడే అంశాలపై ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ అధికారులతో సమీక్షి చేయడం ఏ విధంగా తప్పవుతుందన్నారు. ప్రజా ప్రయోజనకరమైన సమీక్షను సైతం రాజకీయ కోణంలో చూస్తున్న బీఆర్ఎస్ నాయకుల విమర్శలు చేయడం అర్థరహితమన్నారు. సింగరేణి నిధులు రామగుండం ప్రాంత అభివృద్ధికి వినియోగించాలని కోరితే తప్పేంటన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులను ప్రశ్నిస్తే కూడా రాజకీయాలు చేస్తారా అని బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. గతంలో సింగరేణి విషయంలో ఏం జరిగిందో ప్రజలకు తెలుసని, ఇప్పుడు రామగుండం అభివృద్ధి, సింగరేణి కార్మికులు, ప్రజల ప్రయోజనాల కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న కృషిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీడీకే.11వ గనిలో యధావిధిగా బొగ్గు ఉత్పత్తి..

### - ఎలాంటి ప్రమాదం సంభవించలేదు..

### - సింగరేణి అధికార ప్రతినిధి వెల్లడి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్జీ-1 పరిధి జీడీకే. 11వ గనిలో ఆదివారం రెండో షిఫ్ట్‌లో సుమారు రాత్రి 7 గంటల సమయంలో కంటిన్యూస్ మైనర్-1 ప్యానెల్‌లో పనిచేస్తున్న ప్రాంతంలో బొగ్గు రూఫ్ ఫాల్ సంఘటన చోటుచేసుకున్నది. సంఘటన జరిగిన ప్రదేశంలో ఎటువంటి ప్రమాదం జరుగలేదు. ఆ పని ప్రదేశంలో కార్మికులు, వ్యక్తులు కానీ ఉండరని సింగరేణి ఆర్జీ-1 అధికార ప్రతినిధి ఒక ప్రకటనలోలిపారు. కంటిన్యూస్ మైనర్ ఆపరేటర్ సురక్షితమైన ప్రదేశంలో ఉండి రిమోట్ కంట్రోల్ ద్వారా విధులు నిర్వహించడం జరుగుతోంది. కంటిన్యూస్ మైనర్ సపోర్ట్‌లు లేని గోఫ్ ప్రాంతంలో పనిచేస్తున్న సమయంలో, గోఫ్‌లో ఏర్పడే భౌగోళిక ఒత్తిడి కారణంగా బొగ్గు రూఫ్ అప్పుడప్పుడు సహజంగానే కూలిపోయే అవకాశం ఉంటుంది. ఈ సంఘటన కూడా అదే విధంగా చోటుచేసుకున్నది. భద్రతా చర్యల్లో భాగంగా రాత్రి 11 గంటల సమయంలో కంటిన్యూస్ మైనర్‌ను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. ఈ సంఘటనలో ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. ఉత్పత్తి యధావిధిగా జరుగుతున్నదని అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

# తుస్సుమన్న కాంగ్రెస్ హామీలు..




**- 1000 రోజులు గడుస్తున్న పత్తాలేని వాగ్దానాలు..**
**- 2 నుంచి బీఆర్ఎస్ సమర శంఖారావాన్ని పూరిస్తుంది..**
**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం సెప్టెంబర్ 2 నుండి బిఆర్ఎస్ పార్టీ సమర శంఖారావాన్ని పూరిస్తుందని పెద్దపెల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చందర్ మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నయవంచక పాలనను కొనసాగిస్తుందని ఆరోపించారు.100 రోజుల్లో 420 హామీలను అమలు పరుస్తామని చెప్పిన నాయకులు 1000 రోజులు గడుస్తున్న హామీల అమలకు శ్రీకారం చుట్టకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు.ఎన్నికల సందర్భంగా రామగుండంలో కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేసిన అభయహస్తం కార్డులు కూడా బూటకమని ప్రజలు అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు.ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేలా సెప్టెంబర్ 2 నుండి వారం రోజులపాటు నిరసన కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు చందర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రారంభ సూచకంగా గోదావరిఖని మెయిన్ చౌరస్తా వద్ద 420 అడుగుల ఫ్లెక్సీని ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు.ప్రతి డివిజన్‌లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ బకాయిపడిన బాకీకార్డులను పంపిణీ చేస్తామని ప్రకటించారు.ఈ నిరసన కార్యక్రమాలకు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రభుత్వ పనితీరు పట్ల నిరసన వ్యక్తం చేయాలని కోరారు.కాగా,కాంగ్రెస్ అంటేనే మోసమని రేవంత్‌రెడ్డి పాలనతో మరోమారు నిరూపితమైందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కౌశిక హరి ఆరోపించారు.కాంగ్రెస్ చేస్తున్న వంచనను ప్రజలు గమనించారని, రాబోయే రోజుల్లో ప్రజల నుండి తిరుగుబాటును ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.
టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని ఆరోపించారు.సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించిన రేవంత్ సర్కారు వైఖరికి నిరసనగా ఈనెల 5వ తేదీన గనులపై నిరసన కార్యక్రమాలతో పాటు గోదావరిఖనిలోని తమ యూనియన్ కార్యాలయంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.ఉద్దెర మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్,హామీలను అమలుపరచకుండా అందర్నీ వంచనకు గురి చేసిందని బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్యయాదవ్ ఆరోపించారు.పెన్షన్లను పెంచి చెల్లిస్తామని గొప్పలు చెప్పుకున్న రేవంత్ సర్కార్ ఇప్పటివరకు నూతన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించకపోగా వృద్ధాప్య పెన్షన్ల దరఖాస్తులను తిరస్కరిస్తుండడం అన్యాయమని ఖండించారు.విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ కార్పొరేటర్ కర్క పద్మ,నాయకులు మెతుకు దేవరాజ్, కృష్ణవేణి, తోకల రమేష్, దండే రవి తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిమెంట్లపై వ్యతిరేకతతో దుష్ప్రచారం

**- వాస్తవాలు గ్రహించండి- లేకపోతే కార్మికులు క్షమించరు..**
**- ఏఐటీయూసీ ఆర్‌జీ-వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను..**



**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి సమ్మె ప్రధాన డిమాండ్లలో ఒకటైన అలవెన్సులపై పడే టాక్స్‌ను యాజమాన్యమే భరించే విధంగా అగ్రిమెంట్ చేయడం జరిగిందని, దీనిని జీర్ణించుకోలేని కొన్ని కార్మిక సంఘాలు గుర్తింపు సంఘంపై విషం చిమ్ముతూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆర్‌జీ-వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను ఒక ప్రకటనలో విమర్శించారు. సింగరేణిలో గత 11 సంవత్సరాలు గుర్తింపు సంఘంగా ఉన్న టీబీజీకేఎస్ పెర్క్‌పై ఇన్ కమ్ టాక్స్‌ను ఎందుకు రద్దు చేయించలేకపోయిందని ఆయన ప్రశ్నించారు.కోల్ ఇండియాలో గత పది సంవత్సరాల నుండి అక్కడ కార్మికులకు, అధికారులకు,ఇక్కడ సింగరేణి అధికారులకు పెర్క్‌పై పడే ఆదాయపు పన్ను (ఐటీ)ను యాజమాన్యాలు చెల్లిస్తున్నాయన్న విషయం టిబిజికెఎస్ కు తెలియదా అని ఆయన విమర్శించారు.ఈ విషయాన్ని ఆనాడు గుర్తింపు సంఘంగా ఉన్న టీబీజీకేఎస్ కానీ, వారి ప్రభుత్వం కానీ కార్మికులకు ఎందుకు ఇప్పించలేకపోయిందని ఆయన ఆరోపించారు.సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఈ సమస్యను పరిష్కరిస్తే కార్మికులకు మేము దూరమైపోతామనే దుర్బుద్ధితో విషం చిమ్ముతూ దీనిపై కూడా ఏఐటియుసిని విమర్శిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.గత మూడు సంవత్సరాల నుండి ప్రాతినిధ్య సంఘంగా ఉన్న ఐఎన్టీయూసీ ప్రభుత్వ పెద్దల వద్దకు వెళ్లి మెమోరాండాలు ఇస్తూ మేమే దీనిని సాధిస్తామని ప్రగల్భాలు చెప్పిన ఆ యూనియన్ కూడా ప్రభుత్వం ద్వారా ఇప్పించలేకపోయిందని ఆయన ఆరోపించారు.ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులకు సుమారు 50 వేల పై చిలుకు వరకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ను తీవ్రంగా విమర్శిస్తున్న టీబీజీకేఎస్ - టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సింగరేణిలో రాజకీయ జోక్యం, ఆర్థిక అరాచకత్వం, దోపిడీ దౌర్జన్యాలు మొదలయ్యాయని ఆయన గుర్తు చేశారు. ఇదే పరంపరను కాంగ్రెస్ ప్రభుత్వం నిరాటంకంగా కొనసాగిస్తుందన్నారు. సింగరేణిలో ప్రభుత్వ పాలక సంఘ నాయకులు కార్మిక వర్గానికి శాశ్వత సంఘాలు కావని, దీనిని దృష్టిలో ఉంచుకొని కార్మిక వర్గ దృక్పథంతో శాశ్వత హక్కులు తెచ్చిన సంఘంగా ఉన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీపై విశ్వాసం ఉంచాలని ఆయన కార్మిక వర్గానికి గుర్తు చేశారు.

## హామీలు అమలు చేసేవరకు కాంగ్రెస్‌ను వదిలిపెట్టం..

**- బీజేపీ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య-అరుణ్..**



**గోదావరిఖని, జనంసాక్షి :**
కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను రామగుండం నియోజకవర్గంలో బీజేపీ ప్రశ్నిస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య తెలిపారు.గోదావరిఖని శివాజీనగర్‌లోని బీజేపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసిపేట శివాజీతో కలిసి సోమారపు లావణ్య మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 3 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను, ఫోర్ ట్వంటీ హామీలను,13 డిక్లరేషన్‌లను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.మూడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం ఇచ్చామని, ఇకపై హామీలను, ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు బీజేపీ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై పడుతుందని వెల్లడించారు.మోసపూరిత వాగ్దానాలు, ఫోర్ ట్వంటీ హామీలు, పచ్చి అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఒక్క హామీని కూడా నెరవేర్చలేక పోయిందని ఆరోపించారు.ఇక రామగుండం పాలన మాట దేవుడు ఎరుగుగాని, కూల్చి వేతలతో ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.ఇప్పటి నుండి బీజేపీ పార్టీ హామీలను, ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతిరోజూ ప్రశ్నిస్తూనే ఉందని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో సమావేశంలో మండల అధ్యక్షులు ఐతే పవన్, మిట్టపల్లి సతీష్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్, జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు మాతంగి రేణుక, జిల్లా మాజీ కార్యదర్శి జక్కుల నరహరి,జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సుజనశ్రీ, రజిత,చల్ల శోభారాణి, సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్, మారపెల్లి శ్రీనివాస్,ఎతిరాజ్ సురేష్, బూడిద రమేష్, పంగ రవి, పొట్ల వెంకటేశ్,సిలివేరి అంజి, అరిగెల శ్రావణ్, అంకం తిరుపతి, మెరుగు శ్రీనివాస్,మంధిని మహేశ్, రోడ్డ శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చని కాంగ్రెస్..

**- బీజేపీ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య-అరుణ్..**

గోదావరిఖని, జనంసాక్షి :
బీజేపీ వారం రోజుల కార్యచరణలో భాగంగా కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల్లో మోసపూరిత 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య-అరుణ్ అన్నారు.మూడు సంవత్సరాలు పూర్తయిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఒక్క వాగ్దానాన్ని కూడా నెరవేర్చ లేకపోయిందని, ప్రజా ప్రభుత్వం అని చెప్పి పాలనలోకి వచ్చినక ప్రజాకంటక పాలన నడిపిస్తున్నారని ఆరోపిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.సోమవారం రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ 12వ డివిజన్ కార్పొరేటర్ బాబుమియా,23వ డివిజన్ కార్పొరేటర్ బెంద్రం సునీతరెడ్డి, 42వ డివిజన్ కార్పొరేటర్ పాతిపల్లి కావ్య, 44వ డివిజన్ కార్పొరేటర్ కర్రవుల డేవిడ్ రాజుకు వినతిపత్రం అందించారు.రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరుతూ లేని పక్షంలో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సోమారపు అరుణ్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు మాతంగి రేణుక, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సుజనాశ్రీ,చల్లా శోభరెడ్డి, సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్,మారేపల్లి శ్రీనివాస్,బూడిద రమేష్,అంకం తిరుపతి, పంగ రవి, పొట్ల రవి, అరిగెల శ్రావణ,మెరుగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉద్యోగులకు సన్మానం..



గోదావరిఖని, జనంసాక్షి :
సింగరేణి రామగుండం ఏరియా-1 జీఎం కార్యాలయంలో సుదీర్ఘకాలం విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న ఏజీఎం (సివిల్ క్వాలిటి) నాగేశ్వరరావు, ఏజీఎం (ఈ అండ్ ఎం) రాజాజీ, ఎస్టేట్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న బరుపటి పార్వతిని సోమవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి. లలిత్‌కుమార్ హాజరై పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధిలో ఉద్యోగుల కృషి ఎంతో కీలకమని అన్నారు.సంస్థలో ఎన్నో సంవత్సరాల పాటు విధులను అంకితభావంతో,నిబద్ధతతో నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.తమ ఉద్యోగ జీవితంలో ఎదురైన అనేక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సంస్థకు సేవలందించడం గర్వించదగ్గ విషయమన్నారు.పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, జీవితంలో మరో కొత్త అధ్యాయానికి ప్రారంభమని జీఎం అన్నారు. పదవీ విరమణ అనంతరం ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.సింగరేణి సంస్థతో వారికి ఉన్న అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని,సంస్థ అభివృద్ధికి వారు అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని అన్నారు. అనంతరం పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులు తమ సుదీర్ఘ ఉద్యోగ అనుభవాలను, సహచరులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.సింగరేణి సంస్థలో పనిచేసే అవకాశం కల్పించిన యాజమాన్యానికి, తమకు సహకరించిన అధికారులు, సహచర ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జీఎం (క్వాలిటీ) జే.వెంకటరమణ, యస్ఓ టు జియం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీఎంఓఏఐ ప్రతినిధి సీహెచ్.రాజన్న, ఏఐటీయూసీ గుర్తింపు సంఘం జియం అఫిస్ ప్రతినిధి బి.పద్మ, 11వ గ్రూప్ ఏజెంట్ చిలుక శ్రీనివాస్, అధికారులు ధన లక్ష్మిభాయి, బ్రహ్మాజీ, సురేష్, వేణు, నారాయణమూర్తి,పర్సనల్ అధికారులు వేణు, శ్రావణ్‌కుమార్, హనుమంతరావు, వివిధ విభాగాల అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, సహచరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.